సూర్య
19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 19 | సంచిక 130
శనివారం | 28 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, ద్వాదశి రా.8.40, పునర్వసు ఉ.9.43, వర్జ్యం సా.5.21 నుంచి 6.53 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.06 వరకు

### పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు వస్తేనే

# దేశాభివృద్ధి



- ప్రభుత్వంతో విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే అభివృద్ధి
- చేపట్టిన సంస్కరణలు ఇప్పుడిప్పుడే ఫలితాలిస్తున్నాయి
- గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసాం
- వెబినార్‌లో ప్రధాని నరేంద్ర మోడీ

దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

6 లో

# ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు



- డిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన సీబీఐ ఎవిన్యూ కోర్టు
- కేసు నుంచి కేజ్రీవాల్,సిసోడియాలను డిశ్చార్జ్ చేసిన ధర్మాసనం
- సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది
- తీర్పు వినగానే కన్నీళ్ల పర్యంతమైన మాజీ సీంఎం
- ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే గెలుపు మాదే
- బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా ప్రధాని మోడీకి కేజ్రీవాల్ సవాల్
- కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చిందని కీలక వ్యాఖ్యలు

6 లో

### రాజ్యసభ కోసం

# పోటా పోటీ



2 లో


- అభిషేక్ సింగ్ సంఘ్వీకి తిరిగి ఇచ్చే అవకాశం
- తెరపైకి వచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు
- జట్టి కుసుమ కుమార్, విహెచ్‌లకు అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి
- సీపీఐ, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కలిపి 77కు పెరగనున్న బలం
- అదనంగా ఎంఐఎం అండ కూడా లభించడంతో విజయం నల్లేరు మీద నడకే
- బీఆర్ఎస్‌కు నికరంగా ఉన్నది 27 మందే కావటంతో పోటీలో లేనట్టే

### ఉగాదికి ముందే 3 లక్షల

# ఇళ్ల గృహ ప్రవేశాలు

- 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తాం
- వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట
- రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్
- వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే
- గృహ నిర్మాణం, వ్యవసాయరంగపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణం పై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



7 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### యూనివర్సిటీల్లో

# మ్యాన్‌పవర్ ఆడిట్

- 30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు
- గత ప్రభుత్వంలో వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేసింది
- ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ
- ఏయూను తిరిగి టాప్-10 ర్యాంకుల్లోకి తీసుకురావడమే లక్ష్యం
- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు.



7 లో

### జీఐ ఆన్ వీల్స్ బస్సులపై

# జీఐ వారసత్వ ప్రదర్శన


- టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం
- బస్ ప్యానెల్‌పై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం
- కదిలే గ్యాలరీలుగా ప్రజా రవాణా
- జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి



2 లో

దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.

### అంతా ఇంతే!




బుల్లెట్లు వదిలేసి బ్యాలెట్లు పట్టుకుంటారేమో

### మహిళా శిశు సంక్షేమంలో

# ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- పోషకాహార లోపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా విస్తరణకు సన్నాహాలు
- త్వరలో బ్రేక్‌ఫాస్ట్ స్కీం
- సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క




2 లో

మధురానగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖపై జిల్లా డీడబ్ల్యూఓలతో మంత్రి సీతక్క సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

### రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా

# 'నంది నాటకోత్సవాలు'

- క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి
- రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు
- ఎఫ్.డీ.సీపై సమీక్షా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



7 లో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ ని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# న్యాయం చేయండి

- నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితులు డీజీపీకి విజ్ఞప్తి
- బాధితుల పక్షాన ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య, కవిత, విశారదన్ చర్చలు



2 లో

నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామం బాధితులు డిజిపి శశిధర్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డి జి పి శశిధర్ రెడ్డిని డిమాండ్ చేశారు.

# జీఐ ఆన్ వీల్స్ బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన

● టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం ● బస్ ప్యానెల్‌పై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం ● కదిలే గ్యాలరీలుగా ప్రజా రవాణా
● జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్. టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి




తెలంగాణ, బ్యూరో ప్రతినిధి : దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.
రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు.
టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ? మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఎఫ్ఎయూ) విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ను ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంత్రి,పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ వీసీ ? ఎండీ వై.నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన, టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీవి హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.
భౌగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీవి గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన, టీజీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీ మునిశేఖర్ గారు, శ్రీ సిహెచ్. వెంకన్న గారు, శ్రీమతి విజయపుష్ప గారు, శ్రీ రాజశేఖర్ గారు, శ్రీ ఖుస్రో షా ఖాన్ గారు, రీజినల్ మేనేజర్లు శ్రీమతి శ్రీలత గారు, శ్రీమతి సుధ పరిమళ గారు, రీ సాల్వేట్ ఫౌండర్ సీఈవో శుబ్ జిత్ సాహు, జేఎన్ఎఫ్ఎయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మహిళా శిశు సంక్షేమంలో తెలంగాణను
# ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● పోషకాహార లోపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
● రాష్ట్రవ్యాప్తంగా విస్తరణకు సన్నాహాలు ● త్వరలో బ్రేక్‌పాస్ట్ స్కీం ● సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మధుర్‌నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖపై జిల్లా డీడబ్ల్యూఓలతో మంత్రి సీతక్క సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీ ఫుడ్స్ చైర్మన్ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, టీజీ ఫుడ్స్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో బడ్జెట్ కేటాయింపులు, చేసిన ఖర్చులు, అమలవుతున్న పథకాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు చేయబోయే పథకాలు, అంగన్వాడి భవనాల నిర్మాణము, అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్య సరఫరా, అంగన్వాడీ కేంద్రాల కు హాజరు శాతం, ప్రీస్కూల్ యాక్టివిటీ, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. 2199 అంగన్వాడి భవనాలు మంజూరు చేస్తే ఇప్పటివరకు కేవలం 500 భవనాలే పూర్తయ్యాయని.. మిగిలిన భవనాలను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా లోపం లేదా నిర్లక్ష్యం జరిగినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సాక్ష్యం అంగన్వాడి కింద రాష్ట్రంలోని ఆంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం, ప్రీ–స్కూల్ విద్య, పరిశుభ్రమైన, సానుకూల వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. "మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'అమ్మ మాట అంగన్వాడి బాట' అనే నినాదంతో కార్యక్రమాలు ప్రారంభించాం. దీని ఫలితంగా అంగన్వాడి కేంద్రాలకు చిన్నారుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది" అని పేర్కొన్నారు. తెలంగాణను పోషక లోప రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్ఫాస్ట్ స్కీమును ప్రారంభిస్తామని తెలిపారు. ములుగు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అంగన్వాడి చిన్నారులకు రోజుకు 100 ఎంఎల్ విజయ పాలు సరఫరా చేస్తున్నామని చెప్పారు. కౌమార బాలికల్లో రక్తహీనత తగ్గించేందుకు ఆదివాసీలు అధికంగా ఉన్న మూడు జిల్లాల్లో పల్లి, చిరుధాన్యాల చిక్కిలను అందిస్తున్నామని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అంశంపై సమగ్ర నివేదికను అధికారులు సమర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలు లేనిచోట, మొబైల్ అంగన్వాడి సేవలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మిషన్ వాత్సల్య కింద బాలల రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, మిషన్ శక్తి ద్వారా మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. అమ్మాయిల భద్రత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. జిల్లాల వారీగా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని, వాటి వేగాన్ని మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. మహిళల గౌరవం, పిల్లల ఆరోగ్యం, భద్రత, విద్యలపై ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. తెలంగాణను మహిళలు, పిల్లల సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రాజ్యసభ కోసం పోటా పోటీ

● అభిషేక్ సింగ్ సంఘ్వీకి తిరిగి ఇచ్చే అవకాశం ● తెరపైకి వచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు ● జట్టి కుసుమ కుమార్, విహెచ్‌లకు అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి ● సీపీఐ, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కలిపి 77కు పెరగనున్న బలం ● అదనంగా ఎంఐఎం అండ కూడా లభించడంతో విజయం నల్లేరు మీద నడకే ● బీఆర్ఎస్‌కు నికరంగా ఉన్నది 27 మందే కావటంతో పోటీలో లేనట్టే



**(విద్య వెంకట్ – తెలంగాణ బ్యూరో)** : రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న రెండు రాజ్యసభ సీట్లూ కాంగ్రెస్ ఖాతాలోనే చేరనున్నాయి. శాసనసభలో పార్టీలకు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం, సమీకరణాలను బట్టి రెండు స్థానాలనూ కాంగ్రెస్ గెలుచుకోవడం లాంఛనమేనని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ శాసనసభ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అభిషేక్ మను సింఘ్వి (కాంగ్రెస్), సురేశ్‌రెడ్డి పదవీకాలం ఏప్రిల్‌లో ముగియనుంది. దీనితో ఆ రెండు స్థానాల ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపునకు అవసరమైన ఎమ్మెల్యేల సంఖ్యను నిర్ధారించేందుకు ఒక సూత్రాన్ని పాటిస్తారు. అందుబాటులో ఉన్న రాజ్యసభ సీట్ల సంఖ్యకు ఒకటి కలిపి (2+1).. నమోదైన ఓట్ల సంఖ్య (119)తో భాగిస్తారు. ఆ వచ్చిన ఫలితానికి ఒకటిని కలిపి (39.6+1) గెలుపు కోసం అవసరమైన ఓట్ల సంఖ్యను నిర్ధారిస్తారు. ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం ఒక్కో స్థానానికి కనీసం 40 మంది ఎమ్మెల్యేల బలం అవసరం. ఎమ్మెల్యేలు ఎవరైనా ఓటింగ్‌కు గైర్హాజరైతే.. ఆమేరకు కనీసం అవసరమైన బలం తగ్గుతుంది.

**ఎవరి బలాబలాలు ఎలా ఉన్నాయంటే..**

ప్రస్తుతం కాంగ్రెసకు మిత్రపక్షం సీపీఐతో కలిపి 67 మంది ఎమ్మెల్యేలున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినా అనర్హత నిబంధన వర్తించదు. ఈ లెక్కన బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వారినీ కలిపితే కాంగ్రెస్ బలం 77కు చేరుతుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పోగా బీఆర్ఎస్‌కు మిగిలినది 27 మందే. ఇంకా 13 ఓట్లు తక్కువగా ఉన్నాయి. దీనితో కాంగ్రెస్ ఒక సీటును నేరుగా, రెండో సీటును రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుచుకునే అవకాశం ఉంటుంది. బీజేపీ, ఎంఐఎం మద్దతు తీసుకున్నా బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా దక్కే అవకాశం లేదు. ఒకవేళ బీజేపీ, ఎంఐఎం ఓటింగ్‌కు దూరంగా ఉంటే.. ఫార్ములా ప్రకారం గెలవడానికి అవసరమైన ఓట్ల సంఖ్య 35కు తగ్గుతుంది. కాంగ్రెసకు 77 మంది బలం ఉండటంతో నేరుగా రెండు సీట్లనూ గెలుచుకుంటుంది. ఒకవేళ బీజేపీగానీ, ఎంఐఎంగానీ ఒక్క పార్టీయే ఓటింగ్‌కు దూరంగా ఉంటే.. విజయానికి అవసరమైన ఓట్ల సంఖ్య 38కి చేరుతుంది. అందులో మిగిలిన ఏ పార్టీ మద్దతు తీసుకున్నా బలం సరిపోదు. బీజేపీ, ఎంఐఎంతోపాటు ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా ఓటింగ్‌కు దూరంగా ఉంటే.. విజయానికి అవసరమైన ఓట్ల సంఖ్య 32కు తగ్గుతుంది. ఇదే జరిగితే కాంగ్రెసకు ఉన్న బలం మేరకు రెండు రాజ్యసభ సీట్లు నేరుగానే గెలుచుకుంటుంది.

మొత్తంగా రెండు రాజ్యసభ స్థానాలూ కాంగ్రెసకే దక్కే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు విప్‌ను ధిక్కరించి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినా అనర్హత నిబంధన వర్తించకపోవడం కూడా అధికార కాంగ్రెసకు కలిసి వస్తుందని అంటున్నాయి.

**రాజ్యసభ సీటుకోసం కాంగ్రెస్ లో తీవ్ర పోటీ..రేసులో డజను మంది**

త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాల భర్తీ కి షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. తెలంగాణ లో రెండు స్థానాలతో కలుపుకుని దేశవ్యాప్తంగా 37 స్థానాలకు త్వరలో ఎన్నిక జరగనుంది. అయితే రాష్ట్రంలో ఖాళీ కానున్న రెండు స్థానాలు కాంగ్రెస్ కే దక్కే అవకాశం ఉంది. త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాల భర్తీ కి షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం , తెలంగాణ లో రెండు స్థానాలతో కలుపుకుని దేశవ్యాప్తంగా 37 స్థానాలకు త్వరలో ఎన్నిక జరగనుంది. అయితే తెలంగాణ లో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలు ఏ పార్టీ కి దక్కనున్నాయి.. ఈ రెండు సీట్ల కోసం ఎవరు పోటీ పడుతున్నారనేది ఆసక్తిగా మారింది. తెలంగాణ నుంచి ఎంపీ లుగా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి , అభిషేక్ సింఘ్వి ల పదవి కాలం ఏప్రిల్ లో ముగియనుంది. ఆ లోపే కొత్త వారి ఎన్నిక ప్రక్రియ ముగియనుంది. ఫిబ్రవరి 26 నుంచి నామినేషన్ లు స్వీకరించనున్నారు. మార్చి 16 పోలింగ్ జరగనుంది.

**రెండు స్థానాలు కాంగ్రెస్‌కే..?**

తెలంగాణ లో ఎన్నిక జరగనున్న రెండు రాజ్యసభ స్థానాలను ఎమ్మెల్యే లు ఎన్నుకొన్నారు... దీంతో ఆయా పార్టీ ల ఎమ్మెల్యే ల బలాబలాలు కీలకంగా మారాయి.. తెలంగాణ లో 119 ఎమ్మెల్యే లు ఉన్నారు.. అందులో అధికార కాంగ్రెస్ కు 66 మంది ఎమ్మెల్యేలు , బీఆర్ఎస్ కు 37 మంది ఎమ్మెల్యేలు ,ఎంఐఎం కు 7 మంది ,బీజేపీ కి 8 మంది ,సీపీఐ కు ఒక్కరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఒక్క రాజ్యసభ సీటు గెలవాలంటే 40 మంది ఎమ్మెల్యే ల మద్దతు అవసరం..ఇద్దరు ఎమ్మెల్యే లు గెలవాలంటే 80 మంది ఎమ్మెల్యే ల సపోర్ట్ అవసరం... అంటే ప్రస్తుతం కాంగ్రెస్ ఒక స్థానం మాత్రమే గెలిచే అవకాశం ఉంది. రెండో స్థానం కోసం ఇతరుల మద్దతు కాంగ్రెస్ కు అవసరం. ఇక బీఆర్ఎస్ కు 37 మంది ఎమ్మెల్యే లు ఉండగా అందులో 9 మంది కాంగ్రెస్ తో కలసి పనిచేస్తున్నారు..దీంతో బీఆర్ఎస్ బలం 28 కి పడిపోయింది. దీంతో బీఆర్ఎస్ కు కూడా సొంతంగా సీటు గెలిచే బలం లేదు. అయితే కాంగ్రెస్ తనకు ఉన్న 66 మంది ఎమ్మెల్యేలకు తోడు , సీపీఐ కి చెందిన 1 ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ తో పనిచేస్తున్న 9 మంది ఎమ్మెల్యేలు కలుపుకుని 76 మంది ఎమ్మెల్యేల మద్దతు అవుతుంది. అయినా ఆ పార్టీ మరోస్థానం గెలవాలంటే మరో నలుగురు ఎమ్మెల్యే ల మద్దతు అవసరం... దీంతో ఎంఐఎం మద్దతు తో రెండు స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.

**పోటీలో పలువురు ఆశావాహులు..**

కాంగ్రెస్ లో రాజ్యసభ సీటు ఆశిస్తున్న ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది.. ప్రస్తుతం పదవికాలం ముగుస్తున్న అభిషేక్ సింఘ్వీ కి మరోసారి రెన్యూవల్ చేసే అవకాశం ఉంది.. జాతీయ స్థాయిలో పార్టీ అవసరాల దృష్ట్యా అభిషేక్ సింఘ్వీ పేరు మరోసారి ప్రతిపాదించే అవకాశం ఉంది.. ఇక ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తరపున పోటీ చేసిన తెలంగాణ కు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినప్పుడే కాంగ్రెస్ అదిష్టానం సుదర్శన్ రెడ్డి కి రాజ్యసభ హామీ ఇచ్చినట్లు గా ప్రచారం జరుగుతోంది.. ఇక మరోనేత వీహెచ్ పేరు చర్చలో ఉంది... మరోనేత సీఎం కు అత్యంత సన్నిహితుడు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పేరు కూడా పార్టీ నేతల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వేం నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ప్రయత్నం చేసినా సామాజిక సమీకరణాల వల్ల ఎమ్మెల్సీ రాలేదు.. దీంతో రాజ్యసభ కు వేం ను పంపిస్తారని జోరుగా చర్చ జరుగుతోంది. వీరితో పాటు నిజామాబాద్ కు చెందిన ఈరవత్రి అనీల్, జగిత్యాలకు చెందిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. వీరేకాక ఇంకా చాలామంది పేర్లు వినిపిస్తున్నాయి. మొత్తంగా డజనుమందికి పైడా నేతలు సీటు ఆశిస్తున్నారు. ఉన్న రెండు స్థానాలకు ధజను మంది పేర్లు చర్చలో ఉండగా.. ఆశావాహులు మాత్రం తమ వంతు ప్రయత్నం తాము చేస్తున్నారు.గాంధీ భవన్ లో కాంగ్రెస్ నుంచి రాజ్యసభ కు ఎవరిని పంపిస్తారు అనే దానిపై జోరుగా చర్చ జరుగుతుంది.

**తెలంగాణ నుంచి రాజ్యసభకు ఇద్దరు ఫిక్స్**

కాంగ్రెస్ అనూహ్య ఎంపిక? కాంగ్రెస్ అధినాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో అభ్యర్థుల ఖరారు పైన ఒక నిర్ణయానికి వచ్చింది. తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో పార్టీ ఇద్దరు అభ్యర్థులను దాదాపు ఖరారు చేసింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ తో చర్చల తరువాత ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. అయితే, బీఆర్ఎస్ పోటీకి దిగకుంటే కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు ఏకగ్రీవంగా పెద్దల సభకు వెళ్లటం ఖాయంగా కనిపిస్తోంది.




రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. తెలంగాణ సహా 10 రాష్ట్రాల్లో 37 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో తెలంగాణ నుంచి రెండు స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయి. ప్రస్తుతం తెలంగాణ నుంచి పెద్దల సభలో సభ్యులుగా ఉన్న బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వి పదవీ కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. వీరి స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు ఎంపిక కావాల్సి ఉంది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలంతో కాంగ్రెస్ రెండు స్థానాలు దక్కించుకోవటం సులభంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో.. రెండు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. ఢిల్లీ వర్గాల సమాచారం మేరకు ప్రస్తుత సభ్యులు అభిషేక్ సింఘ్వీ కి తిరిగి రెన్యువల్ కానుంది. సింఘ్వీ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం న్యాయ వ్యవహారాల్లో కీలకం గా మారారు. అదే సమయంలో కాంగ్రెస్ అధినాయకత్వానికి సన్నిహిత నేత కావటంతో ఆయనకు తిరిగి అవకాశం ఖాయంగా కనిపిస్తోంది.

**అభిషేక్ సింగ్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డిల వైపు మొగ్గు**

సింఘ్వీ.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి వైపు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ మొగ్గు చూపుతుంది. కాగా, రెండో స్థానం కోసం సుప్రీం మాజీ న్యాయమూర్తి. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు ఖరారు చేసినట్లు సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన్ను రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ తమ అభ్యర్థులను పోటీకి దింపకుంటే.. ఈ ఇద్దరి ఎన్నిక లాంఛనంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ పోటీకి దిగితే మార్చి 16న పోలింగ్, అదే రోజు సాయంత్రం 5గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే.. సుదర్శన్ రెడ్డి ని బరిలోకి దింపితే పోటీ ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి దేశంలోనే అత్యంత లబ్ద ప్రతిష్టులైన ప్రగతిశీల న్యాయకోవిదునిగా కాంగ్రెస్ నాయకత్వం గతంలోనే అభివర్ణించింది. సుదర్శన్ రెడ్డికి సుదీర్ఘ, గొప్ప న్యాయపరమైన అనుభవం ఉందని, ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా, గువాహటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారని ఉప రాష్ట్రపతి ఎన్నిక సమయంలోనే ఖర్గే వివరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిబద్ధతతో, ధైర్యంతో పోరాడుతున్నారని తెలిపారు. దీంతో.. ఇప్పుడు సుదర్శన్ రెడ్డిని పెద్దల సభకు పంపాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. చివరి నిమిషంలో మార్పులు లేకుంటే సుదర్శన్ రెడ్డి, సింఘ్వీ తెలంగాణ నుంచి పెద్దల సభకు వెళ్లటం ఖాయంగా కనిపిస్తోంది.

**జట్టి కుసుమ కుమార్, విహెచ్‌లకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి : ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కోరిన జగ్గారెడ్డి**

ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.




## మావోల లొంగుబాటుపై
# అసెంబ్లీలో ప్రకటన చేస్తా

● జనజీవన స్రవంతిలోకి వచ్చాక చట్ట ప్రకారం ఏదైనా చేసుకోవచ్చు ● చట్టాలు ఉల్లంఘిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మావోయిస్టుల లొంగుబాట్లపై అసెంబ్లీలో ప్రకటన చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత చట్ట పరిధిలో వారు ఏదైనా చేసుకోవచ్చు అని చట్టాలు ఉల్లంఘిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.
మావోయిస్టు పార్టీ మాజీ అగ్రనేతలతో సచివాలయం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో మావోయిజంకు ఇక కాలం చెల్లిందన్నారు. ఇదిలా ఉంటే.. పొలిటికల్ ఎజెండాపైన పలు రకాలుగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు సీఎం రేవంత్ రెడ్డి తో చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, స్పెషల్ బ్రాంచీ ఐజీ సుమతి పాల్గొన్నారు. గతంలో సచివాలయంలోకి మాజీ మావోయిస్టులకు ఎంట్రీ ఉండేది కాదు. కానీ, తాజాగా మాజీ మావోయిస్టు నేతలకు సచివాలయంలోకి సాదర స్వాగతం పలకడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# న్యాయం చేయండి

● నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితులు డీజీపీకి విజ్ఞప్తి ● బాధితుల పక్షాన ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య, కవిత, విశారదన్ చర్చలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామం బాధితులు డిజిపి శశిధర్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డి జి పి శశిధర్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే నిష్పాక్షిక, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జస్టిస్ ఈశ్వరయ్య, జాగృతి కవిత, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్యాచరణ కమిటీ విశారదన్, కుటుంబ సభ్యులు తదితరులు గంటసేపు చర్చలు జరిపారు. డీజీపీ ముందు ఈ క్రింది డిమాండ్లు చర్చించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎస్సీ / ఎస్టీ కేసు పెట్టి ఒక మర్డర్ కేసు పెట్టి 8 మంది నిందితులను అరెస్టు చేయాలి. ఎలాంటి రాజకీయ వత్తిడిలకు లోంగా రాదు. కేసును నిష్పక్షపాతంగా జరపాలి. పోలీసులు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా కేసు విదారణ జరపాలి. బాధితులకు ఒక కోటి ఎక్స్‌గ్రేషియ ఒక ఉద్యోగం ఒక ఇల్లు మంజూరు చేయాలి
బాధితులకు ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలి. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దారుణమైన క్రూరమైన సంఘటన చుస్తే గతంలో కారంచేడు, చుందూరు, నీరుకొండ దుర్ఘటనలు గుర్తుకొస్తున్నాయన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ పెద్ద ఎత్తున ఏకమై ఉద్యమించే ఎదురు తిరిగి సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. చిన్నారి ప్రాణం కోల్పోయిన ఈ విషాదాన్ని సాధారణ ఘటనగా చూడరాదు. ఇది రాక్షస చర్య ఇది సమాజ మనస్సాక్షిని కదిలించిన సంఘటన అని విమర్శించారు.
రాష్ట్రంలో పరిపాలన ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగా జరగడం లేదు. మొత్తం ప్రభుత్వ వ్యవస్థలాన్ని ముఖ్యంగా పోలీస, రెవెన్యూ అధికారుల్లో ఎమ్మెల్యే చెప్పినట్లు చేయాలని ఆదేశాలు ఇవ్వడం రాజ్యాంగ విరోధం. ఇది గతంలో ఎప్పుడు దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు ముఖ్యమంత్రులు పాల్పడలేదన్నారు. ఘటనపై ఎటువంటి రాజకీయ లేదా స్థానిక ప్రభావాలు లేకుండా పారదర్శక దర్యాప్తు జరపాలని, అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందం నియమించాలని సూచించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సహా వర్తించే అన్ని కఠిన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 24 నెలలు నిండిన పసిబిడ్డని నిర్లక్ష్యంగా దురఅహంకారంతో హత్య చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరి హారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. బి.సి.లు దీనిని ఆత్మ గౌరవ పోరాటంగా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

## విత్తన పంటల రైతుల సమస్యలు పరిష్కరించండి

● రైతుల భూములు రాయించుకుంటున్నారు
● రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి కవిత వినతి
● రూ.200 కోట్లు రావాల్సి ఉందని స్పష్టీకరణ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో విత్తన పంటలు సాగు చేస్తున్న రైతుల సమస్యలను తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులను కలిసి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వివరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రైతులు 60 రకాల విత్తనాలను పండిస్తూ సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణను చేసేందుకు కృషి చేస్తున్నారు. కానీ వారికి 2007లో పాసైన కాంట్రాక్ట్ ఫార్మింగ్ అనే చట్టం ప్రకారం ఉండాల్సిన హక్కులు ఉండటం లేదు. రైతుకు మేలు చేసే విధంగా ఆ చట్టాన్ని వాడకోవటం లేదు. ముఖ్యంగా సీడ్ పత్తి రైతులకు ఇచ్చే అడ్వాన్స్‌ను కూడా ఇంటరెస్ట్ తీసుకుంటూ భూములు రాయించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయాధికారులు రైతుల పక్షాన నిలవటం లేదు. చట్టంలో ఉన్న లోటు పాట్లను సరిచేయాల్సిన అవసరం ఉంది. చాలా మంది సీడ్ పండిస్తున్న రైతులు మన రాష్ట్రంలో ఉన్నందున మంచి సీడ్ చట్టం రావాల్సి ఉంది. రైతు కమిషన్ చైర్మన్‌గా సీడ్ పండించే రైతులకు మంచి జరిగేలా మీరే చూడాలి. కరీంనగర్‌లో వరి సీడ్ పండిస్తున్న రైతులకు ఎకరానికి 75 వేలు ఇస్తున్నారు. కానీ గద్వాల్‌లో సీడ్ పత్తి పండించే రైతులకు అడ్వాన్స్, ఫెస్టిసైడ్స్‌కు ఇచ్చే డబ్బులకు కూడా భూమి తనఖా పెట్టించుకుంటున్నారు. పైగా 250 గ్రాముల తరుగు కూడా తీస్తున్నారు.




# శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి

● పనుల పూర్తికి అవసరమైతే టెక్నాలజీ వినియోగించాలని సూచన ● అన్ని స్ట్రీట్ లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇవ్వాలని ఆదేశం
● మున్సిపాలిటీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం నాడు మున్సిపల్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు కీలక సూచనలు చేశారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలి. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్ లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలి. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలి. క్యూర్ పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలి. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలి. హోటల్స్‌కు రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలి. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్ ఎక్విప్ మెంట్ వినియోగించాలి. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలి. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## బండి సంజయ్‌కి మంత్రి పొన్నం కౌంటర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. న్యాయస్థానాల పట్ల గౌరవం ఉన్న వ్యక్తి ఎప్పుడూ బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయరని ఆయన స్పష్టం చేశారు.
హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల తర్వాత సదరు భూమి ప్రభుత్వం సొత్తు అని స్పష్టత వచ్చిందని తెలిపారు. ఆ తీర్పుల ప్రకారం అక్రమంగా ఉన్న వారిని తొలగించే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కోర్టు తీర్పుల పత్రాలను కేంద్ర మంత్రికి పంపిస్తామని, వాటిని పరిశీలించిన తర్వాత ఆయనకు వాస్తవ పరిస్థితులపై అవగాహన వస్తుందని అన్నారు. రాజకీయ ఆరోపణలు చేసేటప్పుడు బాధ్యతతో వ్యవహరించాలని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ నివేదికతో పాటు కోర్టు తీర్పు ప్రతులను పంపించాలని అధికారులను కోరినట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కూడా మంత్రి స్పందించారు. కాళేశ్వరానికి సంబంధించిన రుణభారం కింద రెండు సంవత్సరాల్లో రూ.48 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందని తెలిపారు. రెండు బడ్జెట్లలో కేంద్రం నుంచి ఒక్క రూపాయి ప్రత్యేక నిధులు రాలేదని విమర్శించారు. ఫెడరల్ వ్యవస్థలో తెలంగాణకు సముచిత హక్కులు దక్కాలని, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విధంగా కాకపోయినా కనీసం సగం మేర ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణపై వివక్షపూరితంగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళు న్న ఆదాయం, తిరిగి వస్తున్న నిధులపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రైతు భరోసా సహా ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. కోర్టు తీర్పులను ఎవరైనా గౌరవించాల్సిందేనని, రాజకీయ కక్షసాధింపు ధోరణి సరికాదని వ్యాఖ్యానించారు.
మొత్తానికి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణకు రావాల్సిన నిధులు సాధించడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదల

**రూ.745 కోట్లు విడుదల చేసిన ఆర్థిక శాఖ**

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తోంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపునకు సర్కార్ గ్రీన్ ఛానల్ లో నిధులను విడుదల చేస్తోంది. తాజాగా ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం రూ.745 కోట్లు విడుదల చేసింది. ఫిబ్రవరి మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు నిధులు విడుదల చేశారు. ఉద్యోగులకు ప్రతినెల రూ. 700 కోట్లకు తగ్గకుండా పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అ హామీ మేరకు గత జూన్ నెలాఖరులో రూ .183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. గత సంవత్సరం ఆగస్టు నుంచి ప్రతి నెల కనీసంగా రూ .700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది. విడుదలైన బిల్లులో గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్సులు ఉన్నాయి.

## ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. లో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.
అండర్ పాసుల నిర్మాణం ప్రారంభం: జోయల్ డేవిస్
హైటెక్ సిటీలో భాగంగా ఇవాళ నుంచి కేబీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో జోయల్ డేవిస్ మాట్లాడారు. ఇవాళ(శుక్రవారం) నుంచి ఈ పనులు మొదలయ్యాయని వివరించారు. నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు.

# మేధావులంతా బీజేపీలో చేరుతున్నారు

● సామాజిక స్పృహ గల వారిని బీజేపీలోకి ఆహ్వానిస్తున్నాం ● తెలంగాణలో సీఎం రేవంత్ మజ్లీస్‌తో జతకట్టారు
● హైడ్రా పేరుతో అమాయకుల ఇళ్లు కూలుస్తున్నారు ● ఢిల్లీ లిక్కర్ కేసులో ట్రయల్ మాత్రమే
● సీబీఐపై కోర్టుకు కూడా వెళ్లవచ్చు ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో మేధావులు, విద్యావంతులు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు. బిజెపి సిద్ధాంతం, దేశాభివృద్ధిపై మా దృష్టి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరికల సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడారు. శుక్రవారం ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో డాక్టర్ అనూప్ తమ అనుచర బృందంతో కలిసి పెద్దఎత్తున బిజెపిలో చేరడం చాలా సంతోషకరమైన విషయం. సామాజిక స్పృహతో సేవలందిస్తున్న వారిని మా పార్టీలోకి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన, పారదర్శక పాలన, పనితీరుపై దేశవ్యాప్తంగా ప్రజలకు నమ్మకం పెరిగింది. అందుకే వరుసగా వివిధ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయాలు సాధిస్తోంది. అదే సరళి ఇప్పుడు తెలంగాణలో కూడా మొదలైంది. ముఖ్యంగా యువత ఇతర పార్టీల నుంచి బిజెపిలో చేరుతోందన్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ ముస్లింల వ్యతిరేకులు అంటూ అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు నాటకంలో భాగంగా చేసి చిల్లర రాజకీయ వ్యాఖ్యలే తప్ప మరొకటి కాదు అని అన్నారు. గతంలో ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి స్వయంగా "కాంగ్రెస్ ఈజ్ ముస్లిం, ముస్లిం ఈజ్ కాంగ్రెస్" అని బహిరంగంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింల పార్టీ అని కూడా ప్రకటించారు. ఇది వారి రాజకీయ దృక్పథాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. మజ్లిస్ పార్టీ కాంగ్రెస్‌తో అంటకాగుతోందన్న విషయం ప్రజలకు అర్థమవడంతో, ఆ భయంతోనే రేవంత్ రెడ్డి అక్బరుద్దీన్‌తో మాట్లాడి ఇలాంటి వ్యాఖ్యలు చేయించినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి ఇద్దరూ దోస్తులే. ఎప్పుడూ కలిసే ఉంటారు. బయట మాత్రం నాటకాలు ఆడుతూ, అక్బరుద్దీన్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన కాంగ్రెస్‌కు గానీ, సీఎంకు గానీ నిజంగా వ్యతిరేకంగా మాట్లాడలేదు. ఇద్దరి మధ్య పక్కా అండర్‌స్టాండింగ్ ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌కు కొమ్ముకాస్తోందన్నారు. కాంగ్రెస్-మజ్లిస్ పార్టీల మతపరమైన రాజకీయాలు ప్రజలకు ఇప్పుడు పూర్తిగా అర్థమయ్యాయి. ఈ కారణంగానే రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో తమకు నష్టం జరుగుతుందన్న భయంతో సీఎం రేవంత్ రెడ్డి అక్బరుద్దీన్ చేత ఈ వ్యాఖ్యలు చేయించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్-కాంగ్రెస్-ఎంఐఎం పార్టీలు కలిసి బిజెపి గెలుపును అడ్డుకునే ప్రయత్నం చేశాయి. అదే వ్యూహంతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీని గెలవనీయొద్దన్న ఉద్దేశంతోనే ఈ డ్రామా రాజకీయాలు చేస్తున్నాయన్నారు.
రేవంత్ రెడ్డి చేతిలో గడ్డపార పట్టుకుని పేద ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చారు. కానీ పాతబస్తీలో చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఓవైసీ కాలేజీని మాత్రం హైడ్రా ఎందుకు కూల్చడం లేదు? ఇది స్పష్టమైన వివక్ష అని అన్నారు. ఎంఐఎం-కాంగ్రెస్ పార్టీలు మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. రేవంతుద్దీన్, అక్బరుద్దీన్ ఇద్దరూ దోస్తులే. హైదరాబాద్ తెలంగాణ గుండెకాయ లాంటిది. ఆ నగరాన్ని కబ్జా పెట్టేందుకే ఈ రాజకీయ నాటకాలు. అందుకే హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించిన తీర్పు విషయంలో కేజ్రీవాల్, కవితకు సంబంధించిన డిశ్చార్జ్ పిటిషన్ అనేది పూర్తిగా న్యాయపరమైన ప్రక్రియ మాత్రమే. ఇందులో సీబీఐ, అడ్వకేట్ల మధ్య తలెత్తిన సాంకేతిక అంశాల లోపాలపై కోర్టు నిర్ణయం తీసుకుంది. అంతమాత్రాన వారు అమాయకులని చెప్పలేం అని అన్నారు.
ఇది కేవలం ట్రయల్ కోర్టులో జరిగిన ఒక నిర్ణయం మాత్రమే. తదుపరి చర్యలపై సీబీఐ నిర్ణయం తీసుకోవచ్చు. ఈ కేసులో వాస్తవాలు లేకపోతే సెల్‌ఫోన్లు ఎందుకు తగలబెట్టారు? కేజ్రీవాల్ పాలసీని ఎందుకు మార్చుకున్నారు? రివర్స్ పాలసీ ఎందుకు తీసుకువచ్చారు? ఢిల్లీ ఎక్సైజ్ పాలసీపై మొదట కంప్లైంట్ చేసింది కాంగ్రెస్ పార్టీనే – 2022లో ఆ తర్వాతే 2024లో ఈడీ, సీబీఐ రంగంలోకి దిగాయన్నారు. ఈ కేసులో కేవలం సాంకేతిక లోపాల కారణంగానే డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు అనుమతించినట్లు తెలుస్తోందన్నారు.

# లిక్కర్ కేసులో నాకు క్లీన్ చిట్


● ఇంకా ఈడీ కేసు ఉందని బీజేపీ వాళ్ళు అంటున్నారు ● నన్ను ఐదున్నర నెలలు జైల్లో పెట్టి క్షోభకు గురి చేశారు
● ఎలాంటి ఆధారాలు లేవని జడ్జి తీర్పు ఇవ్వడం నైతిక విజయం ● నాకు ప్రకృతి సహకరిస్తుందని ఆనందం



హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు తన పాలిట నైతిక విజయమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఐదున్నర నెలల పాటు జైలులో ఉంచి తనను మానసిక క్షోభకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె, ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని స్వయంగా జడ్జి తీర్పు ఇవ్వడం ద్వారా కేంద్రం పెట్టినవి తప్పుడు కేసులని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఛార్జ్ షీట్ ఫ్రేమ్ చేయమని కోర్టు అనడం అంటేనే ఈ కేసులో దర్యాప్తు సంస్థల వద్ద ఏమీ లేదని తేలిపోయిందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కవిత తన సొంత పార్టీ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఇప్పుడు నీతులు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు, నేను అరెస్టు అయినప్పుడు ఎక్కడికి వెళ్లారు?" అని ఆమె నిలదీశారు. తనకు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ఎవరూ తెలియదని, ఎంపీగా ఉన్న కారణంగా కేవలం సంజయ్ సింగ్‌తో మాత్రమే పరిచయం ఉండేదని వివరించారు. దర్యాప్తుకు తాను ఎప్పుడూ సహకరించానని, తన దగ్గర ఉన్న ఫోన్లన్నీ ఈడీకి ఇచ్చి ఆధారాలు ఉంటే చూసుకోమని చెప్పానని గుర్తు చేశారు.
సమాజం పట్ల మావోయిస్టు అగ్ర నేతలకు తన కంటే లక్ష రెట్లు ఎక్కువ అవగాహన ఉందని కవిత వ్యాఖ్యానించారు. "నేను బయట ఉండి పోరాటం చేస్తే, వారు అడవుల్లో ఉండి సమాజం కోసం ఫైట్ చేశారు. వాళ్ళు ఇప్పుడు లొంగిపోయి మావోయిస్టు సిద్ధాంతాన్ని బతికించారు" అని ఆమె పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా మాజీ మావోయిస్టులకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదని ఆమె విమర్శించారు. ఇదే క్రమంలో, తాను సొంతంగా పార్టీ పెట్టిన తర్వాత రాజకీయాల్లో చాలా 'సర్‌ప్రైజ్‌లు' ఉంటాయని హింట్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. కుమ్మెర ఘటన బాధితులకు న్యాయం జరగాలని, నిందితులకు కఠిన శిక్ష పడాలని ఆమె డిమాండ్ చేశారు. తాను సమస్యలు ఉన్న దగ్గర షో చేయడానికి వెళ్ళనని, ఘటన జరిగిన రోజునే ఎస్పీతో మాట్లాడానని స్పష్టం చేశారు. అలాగే గాంధీ సరోవర్ కింద గాంధీ విగ్రహం కట్టడాన్ని తప్పు పట్టనని, అయితే ఆ పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడం సరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టుకు క్షమాపణ చెప్పిన విషయాన్ని కూడా ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రకృతి తనకు సహకరిస్తోందని, నిజం నిలకడగా తెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## వీర సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి

**వీ.హెచ్.పి. నేత పగుడాకుల బాలస్వామి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశ స్వాతంత్ర ఉద్యమంలో వినాయక్ దామోదర్ సావర్కర్ త్యాగం అజరామరమని, ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు. సావర్కర్ ధైర్యం అసమానమని, బ్రిటిష్ ప్రభుత్వ తీరును తిరస్కరించి తిరుగుబాటు చేసిన మహోద్యమకారుడు అన్నారు. సావర్కర్ 61వ వర్ధంతి సందర్భంగా కాచిగూడ చౌరస్తాలోని వీర సావర్కర్ విగ్రహానికి పూలమాలవేసి విశ్వహిందూ పరిషత్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ.. కొంతమందికి సావర్కర్ పేరు ఉంటే అసహనం పుట్టుకొస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కొదమసింహాల్లా పోరాడిన వీరుల్లో వీరసావర్కర్ పోరాటపటిమ అగ్రస్థానంలో ఉంటుందని చెప్పారు. అలాంటి సావర్కర్ భారత జాతి సంపద అని చెప్పక తప్పదన్నారు. కానీ సావర్కర్ త్యాగాన్ని చిన్నదిగా చేసి చూపడం, ఆయన గౌరవాన్ని తగ్గించే కుట్ర చేసేందుకు నేడు కొంతమంది పోటీ పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినవారికి ఆకుల్లో , కాని వారికి కంచాల్లో.. వడ్డించినట్లు దేశ చరిత్రను కొంతమంది పక్షపాతంగా చరిత్రలోకి ఎక్కించారని విమర్శించారు. ఎవరు అవునన్నా కాదన్నా సావర్కర్ విప్లవానికి ప్రేరణ అన్నారు. ప్రతి భారతీయుడిలో స్వాభిమానం, విప్లవ జ్వాలను రగిలించిన నిప్పురవ్వ అని వివరించారు. ఆయన త్యాగం, అనుభవించిన చిత్రహింసలు, చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ధైర్యానికి నిలువెత్తు సాక్ష్యం అని, తల్లి భారతి వైభవం కోసం కాలాపాని జైలులో కాలరాత్రులు గడిపిన స్ఫూర్తి ప్రదాత పని సావర్కర్ సేవలను కొనియాడారు. స్వాభిమానం, స్వావలంబనలో జాతి వైభవానికి వెలుగు రేఖ సావర్కర్ అని చెప్పాను. అలాంటి మహనీయుడికి భారతరత్న అవార్డు ఇవ్వడం సముచితం అని బాలస్వామి స్పష్టం చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డును ప్రధానం చేసి, సావర్కర్ చరిత్ర నేటి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం తప్పనిసరి అని చెప్పారు. ఏది ఏమైనా నేటి తరం యువతకు, విద్యార్థులకు సావర్కర్ పోరాట పటిమ, దేశభక్తి, త్యాగానికి గుర్తుగా భారతరత్న ఇచ్చి సత్కరించాలని బాలస్వామి అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఘనపురం రాఘవేంద్ర గౌడ్ అఖిలేష్ రేగు అనిల్ ధీరజ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలి

**ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్, ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలని, వారి ఇద్దరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) రాష్ట్ర కమిటీగా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో, ఎస్.ఎస్.ఏ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్పిడి) కి వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా యూనియన్ ష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ ఈసారి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్ సిబ్బందికి 24 వేల నుండి 32వేలు, వర్కర్లకు నెలకు 19వేలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలపై వివక్షతను రూపుమాపడమే మా లక్ష్యం అంటూ, సాధికారత కావాలని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళలపై తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు ఇతర శాఖల రెసిడెన్షియల్ సిబ్బంది కంటే, ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ సిబ్బంది కంటే కూడా అతి తక్కువ వేతనాలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నదన్నారు. వీరి వేతనాల పెంపు కోసం విద్యాశాఖ ఉన్నతాధికారులకు, ప్రజా భవన్ లో అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు, చివరకు ముఖ్యమంత్రి కి విన్నవించినా వేతనాలు పెంచకపోవడం,సమస్యలు పరిష్కరించక పోవడం అన్యాయమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచి, అమలు చేయాలన్నారు. వర్కర్లు పనిభారంతో అవస్థలకు గురై, అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటైర్ ర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వీక్లీ ఆఫ్, డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. హెచ్ఎంఎస్ విధానం అమలునుండి అకౌంటెంట్లను తప్పించాలని లేదా కేర్ టేకర్ లను నియమించాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ఇన్స్ స్టక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. వర్కర్లకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు .కొత్తగా నియమింపబడి, సంవత్సర కాలంగా వేతనాలు రానివారి బకాయిలను వెంటనే విడుదల చేయాలి. మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి కేజీబీవీ సిబ్బందికిస్తున్న పద్ధతిలోనే వేతనాలు పెంచి, ఇవ్వాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. వీరి సర్వీస్ కాలానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజి మార్కులు ఇవ్వాలని, చాలా ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న వీరి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. అరుణ్ కుమార్ అరుణ, హేమలత, సుమలత, సునీత, అలివేలు, లక్ష్మి, వీరమని, సుశీల తదితరులు పాల్గొన్నారు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్ - 40.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

EOI నెం.02/EE/Divn.40/SBZ/GHMC/2025-26, తేదీ: 26-02-2026
క్రమ సంఖ్య: 1 నుండి 5 వరకు. పని పేరు: సర్కిల్ కార్యాలయంలో ముషీరాబాద్ మరియు కవాడిగూడ సర్కిల్‌ల కోసం దోమల్‌గూడలో హార్డ్‌వేర్ ఉపకరణాల సేకరణ (CCTV కెమెరాలు మరియు ESSL అటెండింగ్ సిస్టమ్)
1). EOI డౌన్‌లోడ్ చేసుకొను (తేదీ మరియు సమయం) 28.02.2026 ఉదయం 10.00 గంటల నుండి. 2) బిడ్ గడువు తేదీ / బిడ్ సమర్పించు తేదీ: 04.03.2026 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. 3) బిడ్ సమాచారం మరియు సమర్పణ కోసం చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, కవాడిగూడ, 3వ అంతస్తు, కవాడిగూడ సర్కిల్ కార్యాలయం, దోమల్‌గూడ. 4) టెక్నికల్ బిడ్ తెరచు తేదీ మరియు సమయం (అర్హత మరియు అర్హత ప్రమాణాలు): 04.03.2026 మధ్యాహ్నం 03.15 గంటల నుండి. 5) ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేదీ మరియు సమయం: 04-03-2026 సాయంత్రం 4.00 గంటల నుండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
డివిజన్ నెం. 40, GHMC

DIPR.RO.No.16147-PP/CL/Advt/1/2025-26 , Dt: 27-02-2026


# ముందుంది ముసళ్ల పండుగ..

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేస్తూ.. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టెక్నికల్ కారణాల వల్ల ఈ మద్యం కేసును ఢిల్లీ కోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. అంత మాత్రం చేత ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా ఇతర నిందితులుగా ఉన్న వారు.. తప్పు చేయలేదని అర్థం కాదని వెల్లడించారు. ఈ కేసును

**ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరటపై బీజేపీ చీఫ్ వ్యాఖ్యలు**


కోర్టు డిశ్చార్జ్ చేసినంత మాత్రాన వారు నిర్దోషులు అయిపోరు అని తెలిపారు. ఒకవేళ వారు అలా భావిస్తే.. ఇది వారి అమాయకత్వమే అవుతుందని విమర్శలు గుప్పించారు. ఇక ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి.. తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై సీబీఐ త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని రామచందర్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ.. పై కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ప్రస్తుత తీర్పు కేవలం ట్రయల్ కోర్టు నుంచి వచ్చింది మాత్రమేనని.. పైకోర్టుకు వెళ్తే తీర్పు మారే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ కేసు కు సంబంధించి కవితకు రామచందర్ రావు.. సూటి ప్రశ్నలు వేశారు. వాళ్లు ఏ తప్పు చేయనపుడు సెల్‌ఫోన్, సిమ్ కార్డును ఎందుకు కాల్చేశారని నిలదీశారు. అటు.. అరవింద్ కేజ్రీవాల్ మద్యం పాలసీని మార్చుకోవాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు విచారణతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని ఈ సందర్భంగా రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీపై మొట్టమొదట సవాల్ చేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.


AU SMALL FINANCE BANK
బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన

**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్)** యొక్క సాధారణ ప్రజలకు మరియు కస్టమర్లకు తెలియజేయడానికి, ఈ క్రింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుంది. ప్రస్తుతం బ్రాంచ్‌లో నిర్వహించబడుతున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. పాత, కొత్త చిరునామాతో పాటు, మార్పు అమలులోకి వచ్చే తేదీ వివరాలను అనుబంధం-A గా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించాలని/కొత్త ప్రదేశాన్ని సందర్శించాలని కోరడమైనది.
మరిన్ని సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా కింది బ్రాంచ్ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి. బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ ఈ నోటీసుతో జతచేయబడిన అనుబంధం-A లో అందించబడింది. **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్).**

"Annexure-A"

| No. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు అమలులోకి వచ్చే తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించు నెంబర్ |
|---|---|---|---|---|---|---|
| 1. | కోదాడ 4755 | తెలంగాణ | 28-ఫిబ్రవరి-26 | గ్రౌండ్ ఫ్లోర్, 12-143/5/4, సూర్యాపేట్ రోడ్, శ్రీనివాస నగర్, (హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర), కోదాడ, సూర్యాపేట, తెలంగాణ-508206 | గ్రౌండ్‌ఫ్లోర్ పైన, వార్డ్ నెం. 1, సర్వే/ప్రెమిసెస్ నెం. 1061, ప్లాట్ నెం. 4,5 ఓల్డ్ ఎన్.హెచ్.సూర్యాపేట్ రోడ్, రఘురాం సినిమా థియేటర్స్ దగ్గర, రోడ్, తెలంగాణ-508206 | 9381429405 |




## అన్నదాతపై పన్ను భారమా?

ప్రముఖ ఆర్థికవేత్త, ప్లానింగ్ కమిషన్ మాజీ డిప్యూటీ చైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లువాలియా ఇటీవల వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించడం గురించి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. పెద్ద భూకమతాలు ఉండి, వివిధ రకాల పంటల ద్వారా భారీ ఆదాయాన్ని గడించే రైతులను పన్ను పరిధిలోకి తీసుకురావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. దీనివల్ల రాష్ట్రాల ఆదాయం పెరుగుతుందని, కేంద్రంపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, భారతదేశం వంటి వ్యవసాయ ఆధారిత దేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భారతదేశం నేటికీ వ్యవసాయంపైనే అత్యధికంగా ఆధారపడి ఉన్న దేశం. మన దేశంలో దాదాపు 40 నుండి 45 శాతం మంది శ్రామిక శక్తి నేరుగా వ్యవసాయ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. మొత్తం జనాభాలో దాదాపు 58 శాతం మంది తమ జీవనోపాధి కోసం ఈ రంగంపైనే ఆధారపడి ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. అయినప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) వ్యవసాయ రంగం వాటా కేవలం 17 నుండి 18 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. ఇలాంటి తక్కువ ఆదాయం వచ్చే రంగంపై పన్నులు విధిస్తే, అది మెజారిటీ ప్రజల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీసే అవకాశం ఉంది. చిన్న, సన్నకారు రైతులు ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి, గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్న తరుణంలో పన్నుల భారం వారిని మరింత కుంగదీస్తుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన భారీ రైతాంగ పోరాటాలు మనకు గుర్తున్నాయి. ఆ చట్టాలు తమ ప్రయోజనాలకు భంగం కలిగిస్తాయని భావించిన రైతులు సుదీర్ఘ కాలం పాటు నిరసనలు తెలిపి, చివరకు ప్రభుత్వం ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేశారు. అప్పుడే అంతటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినప్పుడు, ఇప్పుడు నేరుగా వ్యవసాయ ఆదాయంపై పన్ను విధిస్తే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున అల్లర్లు, గందరగోళం చోటు చేసుకునే ప్రమాదం ఉంది. రైతుల సెంటిమెంట్లను దెబ్బతీసే ఇలాంటి నిర్ణయాలు సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీయడమే కాకుండా, రాజకీయంగా కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. అన్నదాతలను పన్నుల వలలో బంధించడం కంటే, వారికి చేయూతనిచ్చే మార్గాలను అన్వేషించడం ప్రభుత్వాల కనీస బాధ్యత.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రజలపై పన్నుల భారం వేయడం కంటే ఆర్థిక సంస్కరణలపై దృష్టి సారించడం ఎంతో ఉత్తమం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) ఆకర్షించడం ద్వారా కొత్త పరిశ్రమలను స్థాపించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా ఆదాయాన్ని వృద్ధి చేసుకోవచ్చు. అలాగే, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) వంటి సంస్థలలో పాలనాపరమైన సంస్కరణలు చేపట్టి, వృధాను అరికట్టడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవచ్చు. పారిశ్రామికీకరణను ప్రోత్సహించడం, ఎగుమతులను పెంచడం వంటి చర్యలు దీర్ఘకాలికంగా రాష్ట్ర ఖజానాకు బలాన్ని చేకూరుస్తాయి. ప్రజల జేబుల నుండి సొమ్ము తీయడం కంటే, కొత్త వనరులను సృష్టించడం ద్వారా ఆర్థిక పురోగతిని సాధించడం మేధావుల లక్షణం కావాలి.

ఆధునిక యుగంలో సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడం కూడా ఆదాయ వృద్ధికి కీలకమైన మార్గం. ముఖ్యంగా క్రిప్టోకరెన్సీ, బ్లాక్‌చైన్ వంటి రంగాలలో సరైన సంస్కరణలు తీసుకురావడం ద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చు. ఈ రంగంపై స్పష్టమైన నిబంధనలు, పన్ను విధానాలను రూపొందించడం ద్వారా ప్రభుత్వం గణనీయమైన ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. సాంప్రదాయ వ్యవసాయ రంగంపై భారం వేయకుండా, ఇలాంటి అభివృద్ధి చెందుతున్న రంగాలను క్రమబద్ధీకరించడం వల్ల అటు పెట్టుబడులు వస్తాయి, ఇటు ఆదాయమూ పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు పన్నులు మాత్రమే మార్గం కాదని, సృజనాత్మకమైన ఆర్థిక సంస్కరణలే అసలైన పరిష్కారమని పాలకులు గుర్తించాలి. వ్యవసాయంపై పన్నులు విధించడం వల్ల కలిగే సామాజిక పరిణామాలు కేవలం ఆర్థిక రంగానికే పరిమితం కాకుండా దేశ ఆహార భద్రతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. రైతులు ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన మార్కెట్ ధరలతో పోరాడుతున్నారు, ఇటువంటి తరుణంలో పన్నుల భారం వారిని సాగుకు దూరం చేసే ప్రమాదం ఉంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడమే కాకుండా పట్టణాలకు వలసలను పెంచుతుంది. అందువల్ల ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆదాయ వనరుగా చూడకుండా, దేశానికి వెన్నెముకగా భావించి సంరక్షించాల్సిన అవసరం ఉంది. సంపన్న రైతుల పేరుతో పన్నులు ప్రవేశపెట్టినా, అవి చివరకు సామాన్య రైతులకు భారంగా మారుతాయని గత అనుభవాలు హెచ్చరిస్తున్నాయి.

ఆర్థిక వృద్ధిని సాధించడానికి కేవలం పన్నుల పెంపు ఒక్కటే మార్గం కాదని ప్రపంచ దేశాల అనుభవాలు నిరూపిస్తున్నాయి. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం కంటే ఉత్పాదక రంగాల్లో సంస్కరణల ద్వారా వచ్చే ఆదాయం శాశ్వతమైనది, ప్రభావవంతమైనది. విదేశీ సంస్థల నుండి పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు, ఇది పరోక్షంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా పన్ను ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు వంటి చర్యలు ఆర్థిక చక్రం వేగంగా తిరగడానికి దోహదపడతాయి. ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించే పన్నుల కంటే, వారి ఆదాయాన్ని పెంచే విధానాలే నేటి తక్షణ అవసరం.

వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా గ్రామీణ ఆదాయాన్ని పెంచవచ్చనే వాస్తవాన్ని పక్కన పెట్టి కేవలం పన్నుల గురించి ఆలోచించడం సరైన పద్ధతి కాదు. రాష్ట్రాలు తమ ఆర్థిక లోటును పూడ్చుకోవడానికి ఆహార శుద్ధి పరిశ్రమల వంటి అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి. దీనివల్ల అటు రైతులకు తమ పంటకు అదనపు విలువ లభిస్తుంది, ఇటు ప్రభుత్వాలకు పారిశ్రామిక పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతుంది. వ్యవసాయంపై నేరుగా భారం వేయకుండానే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఇలాంటి సమగ్ర వ్యూహాలు నేటి కాలానికి ఎంతో అవసరం.

పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశంలోకి విదేశీ నిధులను రప్పించడం ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. ఎఫ్‌డీఐ నిబంధనలను మరింత సరళతరం చేయడం ద్వారా తయారీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల కల్పనలో విదేశీ పెట్టుబడులు తోడైతే దేశం యొక్క ఎగుమతి సామర్థ్యం పెరుగుతుంది. ఇది కేవలం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడమే కాకుండా, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి తద్వారా పరోక్షంగా పన్నుల ద్వారా ఆదాయాన్ని సమకూరుస్తుంది.

అంతేకాకుండా, క్రిప్టో సంస్కరణల వంటి సరికొత్త ఆలోచనలతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను విస్తరించడం ద్వారా ప్రభుత్వాలు తమ సంప్రదాయ ఆదాయ వనరులకు అతీతంగా ఎదగవచ్చు. బ్లాక్‌చైన్ సాంకేతికతను వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉపయోగించడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చు, ఖర్చులను తగ్గించుకోవచ్చు. డిజిటల్ ఆస్తులపై పారదర్శకమైన పన్ను విధానాన్ని తీసుకురావడం వల్ల యువత నుంచి, పెట్టుబడిదారుల నుంచి సానుకూల స్పందన వస్తుంది. పాతకాలపు పన్ను పద్ధతులకు స్వస్తి చెప్పి, ఇలాంటి నూతన ఆర్థిక మార్గాలను అన్వేషించినప్పుడే దేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా అడుగులు వేయగలదు.

మొత్తం మీద చెప్పాలంటే, భారతదేశం వంటి వ్యవసాయ ఆధారిత దేశంలో ఆర్థిక స్థిరత్వం అనేది కేవలం పన్నుల వసూళ్లపైనే కాకుండా, అన్నదాతల శ్రేయస్సుపై కూడా ఆధారపడి ఉంటుంది. మాంటెక్ సింగ్ అహ్లువాలియా సూచించినట్లుగా సాగుపై పన్నులు విధించడం వల్ల స్వల్పకాలికంగా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూరవచ్చు, కానీ అది కలిగించే సామాజిక ఉద్రిక్తతలు, రైతాంగ అసంతృప్తి దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతాయి. గతంలో సాగు చట్టాల సమయంలో తలెత్తిన నిరసనలు మనకు ఒక గుణపాఠం కావాలి. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చే రంగంపై భారం వేయడం కంటే, నూతన ఆర్థిక సంస్కరణల ద్వారా సంపదను సృష్టించడం సముచితం. అందుకే పాలకులు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆహార శుద్ధి పరిశ్రమలను విస్తరించడం, క్రిప్టోకరెన్సీ వంటి డిజిటల్ ఆర్థిక రంగాలను క్రమబద్ధీకరించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలి. ఆధునిక సాంకేతికతను, విదేశీ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారానే ప్రజలపై పన్నుల భారం లేకుండా ఆర్థిక పురోగతిని సాధించవచ్చు. రైతును రాజుగా చూస్తూనే, పారిశ్రామిక, డిజిటల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినప్పుడే భారతదేశం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుంది.

# ఫోర్బ్స్ 250.. భారతీయ ప్రతిభకు పట్టం!


- అగ్రరాజ్యం పరిణితి వెనుక భారతీయ మేధస్సు
- 250 మంది అత్యుత్తమ ఆవిష్కర్తల జాబితా వెలువరించిన ఫోర్బ్స్
- ఇందులో 11 మంది భారతీయ అమెరికన్లు చోటు హర్షణీయం
- సిలికాన్ వ్యాలీ నుంచి బయోటెక్ ల్యాబ్‌ల వరకు ప్రతి చోటా భారతీయ మూలాలు
- ప్రపంచ సాంకేతిక పటంలో భారతదేశ కీర్తిని చాటుతున్న 11 మంది దిగ్గజాలు





తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక, సాంకేతిక రంగాల గమనాన్ని మార్చడంలో భారతీయ మేధస్సు ఎప్పుడూ ముందుంటుంది. ఫోర్బ్స్ పత్రిక తాజాగా ప్రకటించిన 250 మంది అత్యుత్తమ ఆవిష్కర్తల జాబితాలో 11 మంది భారతీయ అమెరికన్లు చోటు దక్కించుకోవడం మన దేశ ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది. కేవలం వ్యాపారవేత్తలుగానే కాకుండా, ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలకు వినూత్న పరిష్కారాలను కనుగొన్న సృజనశీలురుగా వీరు ఈ గౌరవాన్ని పొందారు. కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధనలు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఊరటనిచ్చే జన్యు చికిత్స వంటి కీలక విభాగాల్లో వీరు అసాధారణ విజయాలు సాధించారు. సిలికాన్ వ్యాలీ నుంచి బయోటెక్ ల్యాబ్‌ల వరకు ప్రతి చోటా భారతీయ మూలాలున్న ఈ మేధావుల సంతకం కనిపిస్తోంది. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూ, ప్రపంచ సాంకేతిక పటంలో భారతదేశ కీర్తిని చాటుతున్న ఈ 11 మంది దిగ్గజాల కృషి, వారు ఎంచుకున్న విలక్షణమైన రంగాల గురించి ఇప్పుడు చూద్దాం.

**వినోద్ ఖోస్లా (వెంచర్ క్యాపిటల్, టెక్నాలజీ):**



వినోద్ ఖోస్లా సిలికాన్ వ్యాలీలో ఒక దిగ్గజంలా నిలిచారు. సన్ మైక్రోసిస్టమ్స్ సహ వ్యవస్థాపకుడిగా ఆయన ప్రస్థానం మొదలైనప్పటికీ, ఇన్వెస్టర్‌గా ఆయన సాధించిన విజయాలు అద్భుతం. ఫోర్బ్స్ జాబితాలో టాప్ 10లో నిలవడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. ఆయన స్థాపించిన ఖోస్లా వెంచర్స్ ద్వారా పర్యావరణ హితమైన శక్తి వనరులు, కృత్రిమ మేధస్సు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే స్టార్టప్‌లకు అండగా నిలిచారు. లాభాల కంటే సమాజంపై ప్రభావం చూపే సాంకేతికతకే ఆయన ప్రాధాన్యతనిస్తారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థల ప్రారంభ దశలో ఆయన అందించిన భారీ పెట్టుబడులు, మార్గదర్శకత్వం ఎంతో కీలకమైనవి. అసాధ్యమని భావించే ఆలోచనలను సైతం సాకారం చేసే సత్తా ఆయనకు ఉంది.



**సత్య నాదెళ్ల (క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ):**

హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన సత్య నాదెళ్ల మైక్రోసాఫ్ట్ సంస్థను పతనం అంచు నుంచి కాపాడి, ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా మార్చారు. ఆయన రాకతో మైక్రోసాఫ్ట్ కేవలం విండోస్ సాఫ్ట్‌వేర్‌కే పరిమితం కాకుండా క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో రారాజుగా ఎదిగింది. సాంకేతికతతో పాటు మానవత్వానికి ప్రాధాన్యతనిచ్చే నాయకుడిగా ఆయనకు పేరుంది. అజూర్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా వ్యాపార ప్రపంచంలో డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చారు. ఆయన నాయకత్వంలోనే మైక్రోసాఫ్ట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా నిలిచింది. ముఖ్యంగా ఓపెన్ ఏఐతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా సెర్చ్ ఇంజన్లు, ఆఫీస్ సాఫ్ట్‌వేర్‌లలో కృత్రిమ మేధస్సును ప్రవేశపెట్టారు. కోట్లాది మంది వినియోగదారుల పనితీరును సులభతరం చేయడంలో ఆయన ఆవిష్కరణలు ఎంతో ప్రభావం చూపుతున్నాయి.

**సుందర్ పిచాయ్ (సెర్చ్ ఇంజన్, ఇంటర్నెట్):**



గూగుల్ ,ఆల్ఫాబెట్ సంస్థల సీఈఓగా సుందర్ పిచాయ్ ప్రపంచవ్యాప్తంగా సమాచార లభ్యతను మార్చివేశారు. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్ వంటి ఉత్పత్తుల వెనుక ఆయన అపారమైన మేధస్సు దాగి ఉంది. సాధారణ సెర్చ్ ఇంజన్ నుండి గూగుల్‌ను ఒక పవర్ హౌస్‌గా మార్చారు. ప్రస్తుతం ఆయన గూగుల్‌ను ఏఐ-ఫస్ట్ కంపెనీగా మార్చే పనుల్లో నిమగ్నమయ్యారు. జెమిని వంటి అధునాతన ఏఐ మోడల్స్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ఇంటర్నెట్ సెర్చ్ అనుభవాన్ని పూర్తిగా మార్చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ టెక్నాలజీ అందుబాటులో ఉండాలన్నదే ఆయన లక్ష్యం. ఆయన నాయకత్వంలో గూగుల్ కేవలం ఇంటర్నెట్ సేవలకే కాకుండా, ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో కూడా పరిశోధనలు చేస్తోంది. ప్రపంచంలోని ఏ మూలన ఉన్న వారికైనా సమాచారం ఉచితంగా, వేగంగా అందడంలో ఆయన కృషి వెలకట్టలేనిది.



**జయ్ చౌదరి (సైబర్ సెక్యూరిటీ):**

జెడ్ స్కేలర్ వ్యవస్థాపకుడైన జయ్ చౌదరి సైబర్ సెక్యూరిటీ ప్రపంచంలో సరికొత్త విప్లవాన్ని సృష్టించారు. సాంప్రదాయ ఫైర్ వాల్స్ పని చేయని చోట, క్లౌడ్ ఆధారిత భద్రతా వ్యవస్థలను ఆయన ప్రవేశపెట్టారు. దీనివల్ల కంపెనీల డేటా మరింత సురక్షితంగా మారుతోంది. ఆయన ప్రవేశపెట్టిన జీరో ట్రస్ట్ సెక్యూరిటీ ఆర్కిటెక్చర్ నేడు ప్రపంచవ్యాప్త ప్రమాణంగా మారింది. దీని ప్రకారం, నెట్‌వర్క్‌లోని ఎవరినీ గుడ్డిగా నమ్మకుండా ప్రతి దశలోనూ వెరిఫికేషన్ జరుగుతుంది. హ్యాకర్ల బారి నుంచి పెద్ద సంస్థలను కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆయన, నేడు అమెరికాలోని అత్యంత ధనవంతులైన ఐటీ పారిశ్రామికవేత్తలలో ఒకరిగా నిలిచారు. నిరంతర ఆవిష్కరణల ద్వారా సైబర్ నేరాలను అరికట్టడమే ఆయన ప్రధాన ధ్యేయం.



**సుమా కృష్ణన్ (బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్):**

క్రిస్టల్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలైన సుమా కృష్ణన్ వైద్య రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అరుదైన చర్మ వ్యాధులతో బాధపడే వారికి శాశ్వత పరిష్కారం చూపేలా జన్యు చికిత్స లో పరిశోధనలు చేశారు. ఆమె ఆవిష్కరణలు ఎంతో మందికి ప్రాణదానం చేస్తున్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఇంటి దగ్గరే వాడుకోగలిగే టోపికల్ జీన్ థెరపీని ఆమె అభివృద్ధి చేశారు. ఇది కేవలం హాస్పిటల్స్‌కే పరిమితం కాకుండా రోగుల సౌకర్యాన్ని పెంచింది. జెనెటిక్ డిజార్డర్లను నయం చేయడంలో ఇది ఒక మైలురాయి. ఆమె కృషిని గుర్తించిన ఫోర్బ్స్, బయోటెక్ రంగంలో ఆమెను ఒక శక్తివంతమైన ఆవిష్కర్తగా అభివర్ణించింది. భవిష్యత్తులో మరిన్ని సంక్లిష్ట వ్యాధులకు ఆమె చికిత్సలను కనుగొనే పనిలో ఉన్నారు.

**నేహా నార్ఖడే (డేటా స్ట్రీమింగ్, సాఫ్ట్‌వేర్):**



నేహా నార్ఖడే డేటా స్ట్రీమింగ్ రంగంలో సరికొత్త ఒరవడిని సృష్టించారు. లింక్డ్ఇన్‌లో పని చేస్తున్న సమయంలో ఆమె అపాచీ కాఫ్కా అనే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఇది డేటాను రియల్ టైమ్‌లో ప్రాసెస్ చేయడానికి ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న అత్యుత్తమ టెక్నాలజీ. ఆమె స్థాపించిన కాన్‌ఫ్లుయెంట్ సంస్థ నేడు వేలాది కంపెనీలకు వెన్నుముకగా నిలుస్తోంది. ఉబెర్ ట్రాకింగ్ నుండి నెట్‌ఫ్లిక్స్ రికమండేషన్స్ వరకు ప్రతిదీ ఆమె రూపొందించిన సాంకేతికత వల్లే సాధ్యమవుతోంది. డేటా నిర్వహణను ఆమె ఎంతో సులభతరం చేశారు. మహిళా పారిశ్రామికవేత్తగా ఆమె ఎంతో మందికి స్ఫూర్తినిస్తున్నారు. ప్రస్తుతం ఆమె కొత్త స్టార్టప్‌ల ద్వారా సెక్యూరిటీ, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఆవిష్కరణలు కొనసాగిస్తున్నారు.



**సంగీతా భాటియా (బయో మెడికల్ ఇంజనీరింగ్):**

ఎంఐటీ ప్రొఫెసర్ సంగీతా భాటియా ఇంజనీరింగ్‌ను వైద్యశాస్త్రంతో అనుసంధానించారు. మానవ కాలేయ కణాలను మైక్రోచిప్‌లపై పెంచడం ద్వారా ఆమె వినూత్న ప్రయోగాలు చేశారు. ఇది ఔషధాల తయారీలో జంతువులపై ప్రయోగాల అవసరాన్ని తగ్గిస్తోంది. వ్యాధి నిర్ధారణ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఆమె పేపర్ డయాగ్నోస్టిక్స్ వంటి చౌకైన పద్ధతులను కనిపెట్టారు. కేన్సర్ కణాలను గుర్తించడంలో ఆమె ఆవిష్కరణలు ఎంతో వేగంగా ఫలితాలను ఇస్తాయి. పేద దేశాల్లో ఆరోగ్య సేవలు మెరుగుపరచడంలో ఆమె కృషి కనిపిస్తుంది. ఆమె చేసిన పరిశోధనలకు గానూ ఆమె అనేక అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు. టెక్నాలజీ ద్వారా రోగుల ప్రాణాలను కాపాడటమే తన పరమావధి అని ఆమె ఎప్పుడూ చెబుతుంటారు.

**అమన్ నారంగ్ (ఫుడ్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్):**



రెస్టారెంట్ రంగంలో డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి అమన్ నారంగ్. ఆయన స్థాపించిన టోస్ట్ ప్లాట్‌ఫారమ్ అమెరికాలోని ఫుడ్ ఇండస్ట్రీ రూపురేఖలను మార్చివేసింది. ఆర్డర్ తీసుకోవడం నుండి పేమెంట్స్ వరకు అన్నింటినీ ఈ సాఫ్ట్‌వేర్ ఏకీకృతం చేస్తుంది. చిన్నపాటి రెస్టారెంట్లు కూడా అత్యాధునిక సాంకేతికతను వాడుకునేలా ఆయన దీన్ని రూపొందించారు. దీనివల్ల వ్యాపారులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందుతున్నాయి. కోవిడ్ సమయంలో ఈ టెక్నాలజీ ఎంతో మందికి జీవనాధారమైంది. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆయన చేసిన ఆవిష్కరణలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. సిలికాన్ వ్యాలీలో ఆయన ఒక సక్సెస్‌ఫుల్ స్టార్టప్ హీరోగా గుర్తింపు పొందారు.



**బైజు భట్ (ఫిన్‌టెక్, స్పేస్ టెక్నాలజీ):**

రాబిన్‌హుడ్ సహ వ్యవస్థాపకుడిగా బైజు భట్ స్టాక్ మార్కెట్ రంగాన్ని ప్రజాస్వామీకరించారు. ఎలాంటి ఫీజులు లేకుండా ట్రేడింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా యువతను స్టాక్ మార్కెట్ వైపు మళ్లించారు. ఫైనాన్స్ రంగంలో ఇది ఒక పెను మార్పు. ప్రస్తుతం ఆయన తన దృష్టిని అంతరిక్ష పరిశోధనలపై మళ్లించారు. ఆర్య అనే కొత్త సంస్థ ద్వారా అంతరిక్షం నుండి సౌర శక్తిని గ్రహించి భూమికి అందించే ప్రయోగాలు చేస్తున్నారు. ఇది భవిష్యత్తులో విద్యుత్ సమస్యకు గొప్ప పరిష్కారం కానుంది. ఆయన ఆలోచనలు ఎప్పుడూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉంటాయి. ఆర్థిక రంగం అయినా, అంతరిక్షం అయినా ఆయన ఆవిష్కరణలు ఎప్పుడూ సంచలనమే సృష్టిస్తాయి.



**నేవల్ రవికాంత్ (ఫైనాన్స్, స్టార్టప్ ఎకోసిస్టమ్):**

నేవల్ రవికాంత్ కేవలం ఒక వ్యాపారవేత్త మాత్రమే కాదు, ఒక ఆలోచనాపరుడు కూడా. ఏంజెల్ లిస్ట్ ద్వారా ఆయన స్టార్టప్ పెట్టుబడుల విధానాన్ని పూర్తిగా మార్చేశారు. కొత్తగా వ్యాపారం మొదలుపెట్టేవారికి పెట్టుబడిదారులను కలపడంలో ఆయన విజయం సాధించారు. ఆయన రూపొందించిన ప్లాట్‌ఫారమ్ వల్ల వేలాది కంపెనీలు నిధులు సేకరించగలిగాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఎవరైనా సొంతంగా ఎదగగలరని ఆయన నిరూపించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ పారిశ్రామికవేత్తలకు ఆయన ఒక రోల్ మోడల్. కృత్రిమ మేధస్సు, క్రిప్టోకరెన్సీ రంగాల్లో కూడా ఆయన లోతైన అవగాహన కలిగి ఉన్నారు. టెక్నాలజీ ద్వారా సంపదను ఎలా సృష్టించాలో ఆయన తన ఆవిష్కరణల ద్వారా ప్రపంచానికి చూపిస్తున్నారు.

**శివ్ రావు (హెల్త్‌కేర్ ఏఐ):**



డాక్టర్ శివ్ రావు వైద్య రంగాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో జోడించారు. ఏబ్రిడ్జ్ () సంస్థ ద్వారా ఆయన వైద్యులకు ఉండే డాక్యుమెంటేషన్ భారాన్ని తగ్గించారు. డాక్టర్ మరియు పేషెంట్ మధ్య జరిగే మాటలను ఏఐ సాయంతో నోట్స్ గా మార్చడం దీని ప్రత్యేకత. దీనివల్ల డాక్టర్లు పేషెంట్లపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుంది. క్లినికల్ డేటాను ఖచ్చితంగా భద్రపరచడంలో ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుంది. ఆరోగ్య రంగంలో డేటా నిర్వహణను ఇది కొత్త పుంతలు తొక్కిస్తోంది. వైద్య వృత్తిలో ఉంటూనే ఇలాంటి సాంకేతిక పరిష్కారాలను కనుగొనడం ఆయన విశిష్టత. హెల్త్‌కేర్ రంగంలో ఏఐ వినియోగానికి ఆయన ఒక మార్గదర్శిగా నిలిచారు.

ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్న ఈ 11 మంది భారతీయ అమెరికన్ల విజయగాథలు కేవలం వ్యక్తిగత విజయాలు మాత్రమే కాదు, అవి ప్రపంచ సాంకేతిక పటంలో భారతదేశం యొక్క మేధోశక్తిని చాటిచెప్పే నిదర్శనాలు. ఈ విజేతలందరిలోనూ ఒక ఉమ్మడి లక్షణం కనిపిస్తుంది, వీరందరూ కేవలం సంప్రదాయ పద్ధతులకు పరిమితం కాకుండా, రాబోయే పదేళ్లలో ప్రపంచం ఏ దిశగా వెళ్తుందో ముందుగానే ఊహించగలిగారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు కృత్రిమ మేధస్సుపై పెట్టిన పెట్టుబడులు నేడు ప్రపంచాన్ని శాసిస్తుంటే, వినోద్ ఖోస్లా వంటి వారు పర్యావరణ పరిరక్షణ కోసం క్లీన్ టెక్నాలజీపై దృష్టి సారించడం వారి అసాధారణ దూరదృష్టిని తెలియజేస్తోంది. వీరు సాధించిన విజయాల్లోని మరొక గొప్ప విశేషం ఏమిటంటే, వీరు తమ ఆవిష్కరణలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. బైజు భట్ స్టాక్ మార్కెట్‌ను అందరికీ చేరువ చేస్తే, అమన్ నారంగ్ చిన్న రెస్టారెంట్ యజమానులకు సాంకేతిక బలాన్ని అందించారు. వీరి ఆవిష్కరణలు కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, సామాజిక మార్పుకు శక్తివంతమైన సాధనాలుగా మారాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశంలో స్థిరపడి, అక్కడి కఠినమైన పోటీని తట్టుకుని ఈ స్థాయికి చేరడం ద్వారా మన దేశ సృజనాత్మకతకు తిరుగులేదని వీరు నిరూపించారు.

ముఖ్యంగా శివ్ రావు,సుమా కృష్ణన్ వంటి వారు ఆరోగ్య రంగంలో చేస్తున్న ప్రయోగాలు భవిష్యత్తులో రోగులకు గొప్ప ఊరటనిస్తాయి. భారతీయ అమెరికన్ ఆవిష్కర్తల ఈ విజయ ప్రస్థానం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తుంది. అపారమైన కష్టం, నిరంతర అన్వేషణ, సమాజానికి మేలు చేయాలనే తపన ఉంటే ఏ రంగంలోనైనా అగ్రస్థానానికి చేరుకోవచ్చని వీరు చాటి చెప్పారు. ఈ 11 మంది మేధావులు ఆవిష్కరించిన సాంకేతికత రాబోయే దశాబ్దాల్లో మానవ జీవనశైలిని మరింత సులభతరం చేయడమే కాకుండా, కొత్త ఆర్థిక అవకాశాలను నిరంతరం సృష్టిస్తూనే ఉంటుంది.

ఫోర్బ్స్ ప్రకటించిన ఈ 250 మంది దిగ్గజ ఆవిష్కర్తల జాబితాలో భారతీయ అమెరికన్లు సాధించిన స్థానం మన దేశ మేధో సంపత్తికి లభించిన గొప్ప గౌరవం. వినోద్ ఖోస్లా, సత్య నాదెళ్ల వంటి అనుభవజ్ఞుల నుండి నేహా నార్ఖడే, శివ్ రావు వంటి ఆధునిక ఆవిష్కర్తల వరకు అందరూ కూడా మానవ జీవన ప్రమాణాలను పెంచే దిశగా అడుగులు వేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక ప్రయోజనాలతో జోడించి, క్లిష్టమైన సమస్యలకు వీరు చూపుతున్న పరిష్కారాలు ప్రపంచ భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయి.

ఈ 11 మంది మేధావుల కృషి కేవలం అమెరికా అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ పారిశ్రామికవేత్తలకు, విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తోంది. నిరంతర పరిశోధన, పట్టుదల, సమాజ హితాన్ని కోరే ఆలోచనా దృక్పథం ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని వీరు నిరూపించారు. రాబోయే కాలంలో వీరి ఆవిష్కరణలు మరింత మందికి ఉపాధిని, మెరుగైన ఆరోగ్యాన్ని, సులభతరమైన జీవనశైలిని అందిస్తాయని మనం ఆశించవచ్చు.

# సైన్స్-టెక్నాలజీల సద్వినియోగంతో వికసిత్ భారత్ !



డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

మానవజాతి పరిణామ క్రమంలో నాటి పాత రాతి యుగం నుండి నేటి డిజిటల్ ఏఐ యుగం వరకు మానవ ప్రగతి ప్రయాణం అద్భుత మైలురాళ్లు దాటుతూ శరవేగంగా ఇప్పటి వరకు కొనసాగింది, రేపటి భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. మనిషి చేయని మాయా విచిత్రాలు లేవు, సృజించని అద్వితీయ అంశాలు కానరావు. అంతర్జాల వల భూగోళాన్ని చుట్టేసి భూమినే కుగ్రామంగా మార్చి వేసింది. ఒకనాటి ట్రంక్ కాల్, ల్యాండ్ ఫోన్, రేడియో, టేప్ రికార్డర్, సిడి ప్లేయర్, బ్లాక్ అండ్ వైట్ టీవీ లాంటివి నేడు అంతరించిన జాబితాలో చేరిపోయాయి. వీటన్నింటికీ ధీటైన సమాధానంగా మన శరీరంలో స్మార్ట్‌ఫోన్ ఓ అదనపు అంగమై తిష్టవేసింది. కమ్యూనికేషన్ విప్లవంతో విశ్వ సమాచారం అంతా మన అరచేతుల్లో బంధీ అయ్యింది. మన జీవనశైలిలో విలక్షణ మార్పులు చోటు చేసుకున్నాయి. మానవాళి సాధించిన ఈ అపూర్వ విజయాలకు పునాదిగా వైజ్ఞానిక శాస్త్రం లేదా సైన్స్ ఆవిష్కరణలు నిలుస్తున్నాయి. వైజ్ఞానిక పరిశోధనల ఫలితాల ఆధారంగా అనువర్తనాలను అన్వేషిస్తూ సాంకేతిక లేదా టెక్నాలజీ పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. సైన్స్ అనేది వేర్లు, కాండం అయితే శాఖలు, పూలు, పండ్లు టెక్నాలజీ అవుతాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంతో భూమి కుగ్రామంగా మారి దూరాలు, దేశాల సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలి పోయాయి. ప్రపంచం ఏ మూలన ఉన్న వ్యక్తితోనైనా క్షణాల్లో సులభంగా వీడియో కాల్ చేసే వెసులుబాటు కల్పించబడింది. మానవాళి జీవన ప్రమాణాలు కాలక్రమంలో అనునిత్యం మెరుగు పడుతున్నాయి.

**నోబెల్ పురస్కారం తెచ్చిన "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణ:**

భారతదేశంలో ఆధునిక వైజ్ఞానిక శాస్త్రం విప్లవానికి, అత్యాధునిక పరిశోధనల పల్లకిని మోసిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ఎందరో మనకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ఈ సర్వోత్తమ భారత శాస్త్రవేత్తల శ్రేణిలో ముందు వరుసలో నిలిచిన నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ చేసిన సైన్స్ పరిశోధనలు ప్రపంచానికే దారి దీపంగా నిలిచాయి. 28 ఫిబ్రవరి 1928న సర్ సి. వి. రామన్ భౌతికశాస్త్ర పరిశోధన ఫలితాలుగా "రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)"ను ప్రతిపాదించి ప్రయోగాత్మకంగా రుజువు చేయడంతో ఆయనకు 1930లో నోబెల్ పురస్కారం దక్కింది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా 28 ఫిబ్రవరిన ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం లేదా నేషనల్ సైన్స్ డే" పాటించడం జరుగుతున్నది. నేటి సైన్స్ పరిశోధన ఫలితాలపైన సిద్ధాంతాలు/సూత్రాలు/ప్రతిపాదనలు/ ఆవిష్కరణలు రేపటి టెక్నాలజీకి ఊపిరి పోస్తున్నాయి. వైజ్ఞానిక శాస్త్రం నుంచి సాంకేతికశాస్త్రం పుట్టుకొచ్చింది. వైజ్ఞానికశాస్త్రాన్ని ఉపయోగించి మానవాళి జీవితాలను మెరుగుపరడానికి సాంకేతికశాస్త్రం పుట్టుకొచ్చింది. ఈ రెండు విభాగాలు నేడు విడదీయరానంతగా కలిసి పోయి 'శాస్త్రసాంకేతిక' రంగాలు లేదా 'సైన్స్ అండ్ టెక్నాలజీ'గా ఆవిర్భవించింది.

**జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం–2026 ఇతివృత్తం:**

అంతరిక్ష లోతులు చూడాలన్నా, వ్యవసాయంలో యంత్రీకరణ సంతరించుకోవాలన్నా, విద్యలో విప్లవాత్మక మార్పులు రావాలన్నా, వైద్య ఆరోగ్య రంగం ఆయుష్షును పెంచాలన్నా, వైజ్ఞానిక శాస్త్ర ఆవిష్కరణలే మూల ఆధారంగా నిలుస్తున్నాయి. 2026 జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవ ఇతివృత్తంగా "వైజ్ఞానికశాస్త్రంలో మహిళలు : వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ఉత్ప్రేరకాలు (వూమెన్ ఇన్ సైన్స్ : కటలైజింగ్ వికసిత్ భారత్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం వేదికగా సైన్స్ పట్ల యువతుల్లో అవగాహన కల్పించడం, 'స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాల్లోకి మహిళలను చేర్పించడం, సైన్స్–టెక్నాలజీ రంగాల వైపుకు యువతుల అడుగులను వేయించడం, మహిళా శాస్త్రవేత్తల్లో పరిశోధనలను ప్రోత్సహించడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం, ప్రయోగశాలల సందర్శనలు, ప్లానిటోరియం సందర్శనలు, జంతు ప్రదర్శనశాలల సందర్శనలు లాంటి అంశాలను నిర్వహించవచ్చు. నేటి యువతలో టెక్నాలజీ వైపు ఉన్న మక్కువతో పోల్చితే సైన్స్ పట్ల ఆదరణ తగ్గుతున్నది. అర్హులైన యువతీయువకులు కెరీర్‌గా సైన్స్ రంగంలోకి రావడానికి మరింత కృషి జరగాలి.

**సైన్స్ – టెక్నాలజీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన భారతీయ మహిళాలు:**

భారత శాస్త్రీయ ప్రగతిలో అద్భుతమైన కృషి చేసిన టాప్ 10 భారతీయ మహిళా శాస్త్రవేత్తలుగా ఆసిమా ఛటర్జీ – కెమిస్ట్ (సైన్స్ విభాగంలో పిహెచ్‌డీ చేసిన తొలి భారతీయ మహిళ ; 1917 – 2006), జానకి అమ్మాళ్ – బోటనీ (సైటోజెనటిక్స్ శాస్త్రవేత్త ; 1897 – 1984), అన్నా మణి (వాతావరణ భౌతిక శాస్త్రవేత్త ; 1918 – 2001), కమలా సోహోనీ (జీవరసాయన శాస్త్రంలో పిహెచ్‌డి ; 1912 – 1998), ఇరావతి కార్వే (భారత తొలి మహిళా ఆంత్రోపాలజిస్ట్ ; 1905 – 1970), రీతు కరిధాల్ – స్పేస్ సైంటిస్ట్ (రాకెట్ వూమెన్ ఆఫ్ ఇండియా), టెసీ థామస్ (మెసైల్ వూమెన్ ఆఫ్ ఇండియా), గగన్‌దీప్ కాంగ్ (వైరాలజీ, వ్యాక్సీన్ సైంటిస్ట్), నందినీ హరినాథ్ (ఇస్రో శాస్త్రవేత్త) లాంటి ఎందరో మహిళా శాస్త్రవేత్తలు నేటి యువతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరితో పాటు ఆనందీబాయ్ గోపాల్‌రావ్ జోషీ (తొలి భారతీయ గైనకాలజిస్ట్), రాజేశ్వరి ఛటర్జీ (భారతీయ తొలి మహిళా ఇంజనీర్), కల్పన చావ్లా (మహిళా వ్యోమగామి), డా: ఇందిరా హిందుజా ( భారతీయ తొలి మహిళా ఐవిఎఫ్ స్పెషలిస్ట్), అతిథి పంత్ (అంటార్కిటికా చేరిన తొలి భారతీయ మహిళా ఓషియానోగ్రాఫర్) లాంటి మహిళా శాస్త్రవేత్తలు మన శాశ్త్రసాంకేతిక రంగాలను సుసంపన్నం చేస్తూనే నేటి యువతులకు దారి దీపంగా నిలుస్తున్నారు.

**సర్ చంద్రశేఖర వెంకట రామన్ జీవిత విశేషాలు:**

భారత ప్రథమ నోబెల్ పురస్కారం గ్రహీత అయిన చంద్రశేఖర వెంకట రామన్ 07 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. విశాఖపట్నంలోని పాఠశాల విద్య, మద్రాసు యూనివర్సిటీలో బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేస్తూ బంగారు పతకాలు పొందారు. 1907–33 మధ్య "ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్" విభాగంలో భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేశారు. 28 ఫిబ్రవరి 1928న పారదర్శక యానకం గుండా ప్రయాణించిన కాంతి ధర్మాలు మారుతాయనే అంశాన్ని కనుగొనడం జరిగింది. 'స్కాటరింగ్ ఆఫ్ లైట్' విషయంలో శాస్త్రవేత్త కె ఎస్ కృష్ణన్‌తో కలిసి 'రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)' అనే దృగ్విషయాన్ని ప్రతిపాదించారు. తన శిష్యరికంలో జిఎస్ రామచంద్రన్, విక్రమ్ సారాభాయ్, శివరామకృష్ణన్, పంచరత్నమ్, శ్రీనివాస కృష్ణన్, రామనాథన్ లాంటి ఎందరో భారత ప్రముఖ శాస్త్రవేత్తలు సైన్స్ రంగంలో ఎనలేని ప్రతిభను ప్రదర్శించారు. ఉద్యోగ విరమణ తర్వాత "రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్"ను నెలకొల్పి పరిశోధనలు కొనసాగిస్తూ "సర్" అనబడే గౌరవ బిరుదును పొందారు. భారత అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"తో పాటు ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ, నైట్ బ్యాచిలర్, హుజెస్ మెడల్, లెనిన్ పీస్ ప్రైజ్ లాంటి ఎన్నో పురస్కారాలు పొందిన సర్ సి వి రాన్ 21 నవంబర్ 1970న తుదిశ్వాస విడిచారు.

సైన్స్ అనబడే కత్తికి ఇరువైపుల పదును ఉంటుంది. సైన్స్‌ను మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి కూడా వినియోగించవచ్చని నేటి డిజిటల్ యుద్ధాలు రుజువు చేస్తున్నాయి. సైన్స్ రూపొందించిన అణుబాంబులు క్షణాల్లో భూగోళాన్ని మరుభూమిగా మార్చవచ్చని మనకు తెలుసు. సి వి రామన్ చూపిన వైజ్ఞానిక శాస్త్ర బాటన యువభారతం నడుస్తూ ప్రపంచ దేశాలకే మన సైన్స్ పరిశోధనలు స్ఫూర్తి నింపాలని కోరుకుందాం, వికసిత్ భారత్ లక్ష్యాలను 2047 లోపు చేరడానికి యువతులు కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించడానికి ముందుకు రావాలని కోరుకుందాం.




# పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు వస్తేనే దేశాభివృద్ధి

## ప్రభుత్వంతో విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే అభివృద్ధి-చేపట్టిన సంస్కరణలు ఇప్పుడిప్పుడే ఫలితాలిస్తున్నాయి-గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసాం -వెబినార్ లో ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ : దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. 'వికసిత్ భారత్' కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మరోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు.

"బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి. సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు. దేశ నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతీ బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక అడుగు అవుతుంది. మన ముందు ఉన్న ఆ పెద్ద లక్ష్యం ఏమిటంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావని. ప్రతీ సంస్కరణ, ప్రతీ మార్పు ఈ సుదీర్ఘ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే చేయాలి." అని -ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

అదేవిధంగా, ఆర్థిక రంగం గురించి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చించారు. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడి చట్రాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

"విదేశీ పెట్టుబడి చట్రాన్ని సులభతరం చేస్తున్నాం. పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మరింత చురుగ్గా చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. బాండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి ప్రక్రియను సులభతరం చేస్తున్నాం. దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే బాండ్ మార్కెట్ సంస్కరణలను మనం చూడాలి. స్థిరమైన విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి మనం సరికొత్త సాధనాలను తీసుకురావాలి. ప్రభుత్వం, పరిశ్రమ, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య ఉమ్మడి వెంచర్‌గా స్పష్టమైన సంస్కరణ భాగస్వామ్య చార్టర్ను అభివృద్ధి చేయాలి" అని భారత ప్రధాని, నరేంద్ర మోదీ, అన్నారు

అదేవిధంగా పరిశ్రమలు నూతన ఉత్సాహంతో ముందుకు రావాలని ప్రధాని మోదీ కోరారు. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం కోసం 'రిఫార్మ్ పార్టనర్‌షిప్ చార్టర్' రూపొందించాలని ప్రధాని ప్రతిపాదించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పత్రం కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు

## డిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన సీబీఐ కోర్టు-కేసు నుంచి కేజ్రీవాల్ డిశ్చార్జ్ చేసిన ధర్మాసనం-సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది-తీర్పు వినగానే కన్నీళ్ల పర్యంతమైన మాజీ సింఎం-ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే గెలుపు మాదే-బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా- ప్రధాని మోడీకి కేజ్రీవాల్ సవాల్- కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చిందని కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ఆప్ పతనానికి కారణమైన మద్యం విధాన రూపకల్పనలో అవినీతి హై-ప్రొఫైల్ కేసును దిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను కేసులో ఇరికించారని సీబీఐపై కోర్టు తీవ్రంగా మండిపడింది. ఎక్సైజ్ పాలసీలో ఎలాంటి కుట్ర లేదా నేరపూరిత ఉద్దేశ్యం లేదని న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కల్వకుంట్ల కవిత సహా 23 మందికి విముక్తి కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. వారిపై చర్యలు తీసుకోవడానికి తగిన సాక్ష్యాలను సమర్పించడంలో సిబిఐ విఫలమైందని పేర్కొంది. నిందితులపై ప్రాథమిక కేసులు నమోదు చేయలేదని, సీబీఐ ఛార్జిషీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని న్యాయమూర్తి అన్నారు. ఏ సాక్షి, వాంగ్మూలంతో చార్జిషీట్‌లోని అభియోగాలు సరిపోవడం లేదని పేర్కొన్నారు. దిల్లీ మద్యం విధాన రూపకల్పన కేసులో "సౌత్ గ్రూప్" అనే పదాన్ని ఉపయోగించడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తంచేసింది. అలాంటి వ్యక్తీకరణకు స్పష్టత, సరైన ఆధారాలు లేవని తెలిపింది.

**కన్నీరుపెట్టుకున్న కేజ్రీవాల్**

కోర్టు తీర్పు అనంతరం ఆవరణలో మీడియా ముందు మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు కేజ్రీవాల్. "ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఐదుగురు నేతలను జైలులో పెట్టారు. సీఎం, డిప్యూటీ సీఎం సహా ఐదుగురిని జైలులో పెట్టారు. కేజ్రీవాల్ ఏనాడూ అవినీతికి పాల్పడలేదు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడినవాళ్లం మేం. ప్రధాని మోదీ కేవలం విపక్షాలపైనే దృష్టి పెట్టారు. ప్రజల సమస్యలను ప్రధాని మోదీ ఏమాత్రం పట్టించుకోరు. నిరుద్యోగం, దిల్లీలో పొల్యూషన్ గురించి మోదీ మాట్లాడరు. విపక్ష నేతలను రాజకీయంగా వేధించడం గురించి మోదీ ఆలోచిస్తారు" అని ఆరోపించారు. తాను, మనీశ్ సిసోదియా ఇద్దరూ నిజాయితీపరులు అని కోర్టు చెప్పిందని ఆయన అన్నారు.

**మోడీ, షాలపై విమర్శలు**

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ పార్టీని రాజకీయంగా నశింపజేయాలనే ఉద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. అంతేకాదు, దిల్లీలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, అందులో భారతీయ జనతా పార్టీ 10 సీట్లకంటే ఎక్కువ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

**నిజాయతీపై మచ్చ వేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర**

శుక్రవారం మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్, మద్యం విధానం కేసులో తనతో పాటు ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, మరికొంతమందికి కోర్టు ఊరట ఇచ్చిందని తెలిపారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. "ఇది పూర్తిగా ఫేక్ కేసు. మా నిజాయతీపై మచ్చ వేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసింది" అంటూ కేజ్రీవాల్ మండిపడ్డారు.

రాజకీయాల నుంచి తప్పుకుంటా!

. "సీబీఐ, ఈడీ వంటి కేంద్ర సంస్థలను ఆయుధాలుగా ఉపయోగించి మమ్మల్ని జైలుకు పంపించారు. నా కుటుంబసభ్యులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా ప్రధానికి సవాల్ విసిరారు. "దిల్లీలో మీకు అంత ప్రజాదరణ ఉంటే వెంటనే ఎన్నికలు పెట్టండి. బీజేపీకి 10 సీట్లు కూడా రావు. అంతకంటే ఎక్కువ వస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటాను" అని స్పష్టం చేశారు.

కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న బీజేపీ

కేజ్రీవాల్ మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దిల్లీ ప్రజల కోసం పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్లు నిర్మించిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని, ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్స్ వంటి సేవలు అందించామని గుర్తుచేశారు. "మేం అభివృద్ధి రాజకీయాలు చేశాం. కానీ బీజేపీ మాత్రం కేసులు, కక్షసాధింపు రాజకీయాలు చేస్తోంది" అని విమర్శించారు. దిల్లీలో కాలుష్యం, యమునా నది కాలుష్యం, దెబ్బతిన్న రోడ్లు వంటి సమస్యలపై కూడా ఆయన కేంద్రాన్ని నిలదీశారు.

**ఈడీ కేసుల్లోనూ ఊరట కోసం కోర్టుకు**

"మూడుకోట్ల మంది ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి మమ్మల్ని వేధిస్తున్నారు" అని అన్నారు. ఇక కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరుపై కూడా కేజ్రీవాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీఐ విచారణలో లోపాలున్నాయని కోర్టే వ్యాఖ్యానించిందని చెప్పారు. ఇదే విషయంపై సీబీఐ పనితీరును ప్రశ్నించారు. అదేవిధంగా ఈడీ కేసుల్లోనూ ఊరట కోసం కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

**ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది: కేజ్రీవాల్**

"దేశ ప్రజలకు మోదీ, అమిత్ షా క్షమాపణలు చెప్పాలి. ప్రజలు అధికారాన్ని అభివృద్ధి కోసం ఇచ్చారు గానీ, ప్రతీకార రాజకీయాల కోసం కాదు" అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ ఎప్పుడూ ప్రజల మేలు కోసం పనిచేస్తుందని, మాకంటే బాగా పనిచేయాలని బీజేపీని కోరుతున్నామని చెప్పారు. "ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది. ప్రజలు మా నిజాయతీని గుర్తిస్తారు. మేం దిల్లీ అభివృద్ధికే కట్టుబడి ఉంటాం" అని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

**కేసు ఏమిటంటే?**

దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని, ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి.

ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.

# ఆఫ్రికాలో పింక్ కారిడార్ మోడల్

## అంతర్జాతీయ గుర్తింపు అందుకున్న బెంగాల్ సంస్థ-పేదలకు ఉచితంగా, వేగంగా, సమగ్రంగా క్యాన్సర్ చికిత్స-ప్రాణాలు కాపాడుతున్న పింక్ కారిడార్ మోడల్



కోల్‌కతా : క్యాన్సర్ అంటే ఒకప్పుడు ప్రాణభయం. చికిత్స ఖర్చులతో కుటుంబాలు కూలిపోయిన సందర్భాలు అనేకం. అయితే ఇప్పుడు ప్రభుత్వ స్థాయిలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య సేవలతో పేదలకు కూడా ఆశాకిరణం కనిపిస్తోంది. ఈ క్రమంలో బంగాల్ రూపొందించిన పింక్ కారిడార్ మోడల్ దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రశంసలు అందుకుంటోంది.

బ్రిటన్ ఇటీవల ఆ నమూనాను ఆమోదించి, ఆఫ్రికా దేశాల్లో అమలు చేయాలని నిర్ణయించడం విశేషం. అసన్సోల్ జిల్లా ఆసుపత్రిలో కేన్సర్ చికిత్స విజయాలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ విషయాన్ని రాష్ట్ర క్యాన్సర్ కేర్ విభాగం నోడల్ అధికారి, ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డా. దీప్తేంద్ర సర్కార్ వెల్లడించారు.

**ఉచిత చికిత్సకు వినూత్న చర్యలు**

క్యాన్సర్ చికిత్స ఖర్చులు అధికంగా ఉండటంతో పేద రోగులు వైద్యం పొందలేకపోయే పరిస్థితులు గతంలో కనిపించేవి. దీనికి పరిష్కారంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా బ్రెస్ట్ కేన్సర్ చికిత్స కోసం పింక్ కారిడార్ వ్యవస్థను తీసుకొచ్చింది. రాష్ట్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రి ఎస్ఎస్‌కేఎం హాస్పిటల్ను జిల్లా ఆసుపత్రులతో డిజిటల్ పద్ధతిలో అనుసంధానం చేశారు. హెల్త్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ ద్వారా రోగుల వివరాలు వెంటనే అప్లోడ్ అవుతాయి. దీంతో పరీక్షలు, బయోప్సీలు, వైద్యుల సలహాలు అన్నీ వేగంగా అందుబాటులోకి వస్తున్నాయి. చికిత్స ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభమవుతోంది.

**హబ్ అండ్ స్పోక్ మోడల్**

ఆ వ్యవస్థలో రాష్ట్రవ్యాప్తంగా 37 హబ్‌లు, 28 స్పోక్ ఆసుపత్రులు ఏర్పాటు చేశారు. జిల్లా ఆసుపత్రులనే స్పోక్ కేంద్రాలుగా అభివృద్ధి చేశారు. అక్కడే ప్రాథమిక పరీక్షలు, స్క్రీనింగ్, బయోప్సీలు నిర్వహిస్తున్నారు. తర్వాత నిపుణులైన వైద్యులు ఆన్‌లైన్‌లో కేసులను పరిశీలించి చికిత్స విధానాన్ని సూచిస్తున్నారు. అవసరమైతే జిల్లా ఆసుపత్రుల్లోనే శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఆసన్సోల్ ఆసుపత్రిలో ఇప్పటికే బ్రెస్ట్, కాలన్, ప్యాంక్రియాస్, కిడ్నీ కేన్సర్‌లకు శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే బ్రెస్ట్ రీకన్స్ట్రక్షన్ శస్త్రచికిత్సలు జరగడం విశేషమని వైద్యులు చెబుతున్నారు.

**రోగులకు సమయం, డబ్బు ఆదా**

గతంలో క్యాన్సర్ పరీక్షల కోసం మెడికల్ కాలేజీలకు వెళ్లాల్సి వచ్చేది. రోజులు గడిచేవి. ఈలోగా వ్యాధి ముదిరిపోయేది. ఇప్పుడు జిల్లా ఆసుపత్రుల్లోనే పరీక్షలు, చికిత్స అందుబాటులో ఉండటంతో రోగులు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేసుకుంటున్నారు. త్వరగా చికిత్స మొదలవడంతో కోలుకునే అవకాశాలు పెరిగాయి.

**పింక్ కారిడార్ అంటే ఏమిటి?**

రోగి ముందుగా జిల్లా ఆసుపత్రికి వస్తాడు. అక్కడ పరీక్షలు పూర్తిచేసి వివరాలు పోర్టల్‌లో నమోదు చేస్తారు. వెంటనే వర్చువల్ మెడికల్ బోర్డు ఏర్పడి నిపుణులు చికిత్స ప్రణాళిక రూపొందిస్తారు. తదుపరి రోజు నుంచే చికిత్స ప్రారంభమవుతుంది. పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వైద్య సేవలే రోగి వద్దకు చేరుతున్నాయి. ఈ సమగ్ర వ్యవస్థకే పింక్ కారిడార్ అని పేరు.

**బ్రిటన్ ప్రశంసలు- ఆఫ్రికాలో అమలు**

ఆ నమూనాను ఇటీవల యూనిటైడ్ కింగ్డమ్లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రదర్శించగా విశేష స్పందన లభించింది. బ్రిటన్ ప్రభుత్వం ఇప్పటికే ఆఫ్రికాలోని పలు దేశాల్లో క్యాన్సర్ సేవలు అందిస్తోంది. అక్కడ కూడా బంగాల్ మోడల్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. డాక్టర్ సర్కార్ మాట్లాడుతూ, "భారత ప్రభుత్వానికి మూడు ప్రధాన స్క్రీనింగ్ కార్యక్రమాలు ఉన్నా, బంగాల్ ప్రత్యేక మోడల్ రూపొందించింది. ఆఫ్రికా దేశాల్లో ఈ విధానం మరింత ఫలితాలు ఇస్తుందని బ్రిటన్ నిపుణులు అభిప్రాయపడ్డారు" అని తెలిపారు.

**రాష్ట్రానికి గర్వకారణం**

పేదలకు ఉచితంగా, వేగంగా, సమగ్రంగా క్యాన్సర్ చికిత్స అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న ఈ పింక్ కారిడార్ మోడల్ ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలవడం రాష్ట్ర ఆరోగ్య శాఖకు గర్వకారణమని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా ఆసుపత్రుల నుంచే ప్రాణరక్షక వైద్యం అందుబాటులోకి రావడం ద్వారా క్యాన్సర్‌కు భయం కాదు, చికిత్సే మార్గం అనే నమ్మకాన్ని బంగాల్ ప్రభుత్వం ప్రజల్లో తీసుకొచ్చింది.

# ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

## తమిళనాట ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు-ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం-ప్రాచీన కాలం నుంచే తమిళనాడులో కుడవోలై విధానం- అది ప్రపంచానికి ఆదర్శం- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక




చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించారు. చెన్నైలో జరిగిన ఆ సమావేశంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎన్నికలను ఒకే దశలో నిర్వహించాలని ఎక్కువ పార్టీలు కోరినట్టు అధికారులు తెలిపారు. డబ్బు, బహుమతుల ప్రలోభాలకు కట్టడి విధించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

**అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా!**

ఈ సమావేశాన్ని భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్‌లతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ, భద్రత, సిబ్బంది శిక్షణ, ఈవీఎంల నిర్వహణ, చట్టవ్యవస్థ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను సమీక్షించారు.

**కఠిన చర్యలు తప్పవు**

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బు ప్రభావం, ఉచిత పథకాల పంపిణీ వంటి అక్రమాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. అక్రమాల నివారణకు ఫ్లయింగ్ స్క్వాడ్ల సంఖ్యను పెంచాలని కూడా సూచించాయి. దీనిపై స్పందించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికలు ఎప్పటికీ చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రలోభాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా!**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజాస్వామ్య సంప్రదాయాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. తమిళనాడుకు ప్రజాస్వామ్యంలో గొప్ప చరిత్ర ఉందని, ప్రాచీన కాలంలోనే కుడవోలై విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు. ఇది ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఇటీవల 72 దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ సమావేశం నిర్వహించి, తమిళనాడులో శతాబ్దాల క్రితమే అమలులో ఉన్న ఎన్నికల విధానం గురించి వివరించామని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగుతోందని ఆయన తెలిపారు. అర్హులైనవారూ తప్పిపోకూడదని, అనర్హులైనవారూ జాబితాలో చేరకూడదనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని చెప్పారు. తమిళనాడులో అమలు చేస్తున్న విధానం దేశానికి మోడల్‌గా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 వేల పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించనున్నారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు అందరికీ సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింతగా!**

ఎన్నికల పారదర్శకతను పెంచేందుకు కొత్త చర్యలు తీసుకున్నట్టు సీఈసీ వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ఈవీఎంల లెక్కింపుకు ముందే పూర్తి చేయనున్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా వీవీప్యాట్ స్లిప్‌ల లెక్కింపు జరుగుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు అనంతరం అభ్యర్థులు ఫీజు చెల్లించి ఏడు రోజుల లోపు ఈవీఎంలను వీవీప్యాట్‌లతో సరిపోల్చుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని చెప్పారు.

**పక్షపాతం లేకుండా విధులు**


ఇటీవల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలు, వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, పక్షపాతం లేకుండా విధులు నిర్వర్తించాలని కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వారిపై జీరో టాలరెన్స్ విధానం పాటిస్తామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. మొత్తానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి సన్నాహాలు జరుగుతున్నాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

**కౌంటింగ్ అయిన వారం వరకు ఈవీఎం-వీవీప్యాట్ వెరిఫై**

ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత కూడా అభ్యర్థులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. కౌటింగ్ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీప్యాట్ల స్లిప్పులను వెరిఫై చేసుకోవడానికి అభ్యర్థులకు అనుమతి ఇచ్చింది. అయితే అందుకు కొంత మొత్తం చెల్లించాలని చెన్నైలో జరిగిన కార్యక్రమంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. "తమిళనాడులోని 75,000 పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. ఇక్కడ నిర్వహించిన సర్ ప్రక్రియ దేశానికి ఒక మోడల్‌గా నిలిచింది. ఈవీఎం రౌండ్ల కంటే ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంట్ చేసేలా నిర్ణయం తీసుకున్నాం" అని జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. అలాగే తమిళనాడులో అన్ని పార్టీలు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని కోరాయని పేర్కొన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# అఫ్గన్, పాక్ మధ్య యుద్ధ మేఘాలు...

## ఆత్మాహుతి దళాన్ని సిద్ధం చేసిన తాలిబన్లు-టీటీపీ ఉగ్రవాదుల వెనుక తాలిబన్లు ఉన్నారన్న పాక్-గతేడాది జనవరి నుంచి ఇరు దేశాలూ పరస్పర దాడులు



న్యూఢిల్లీ: అఫ్గనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. తాలిబన్లే లక్ష్యంగా అఫ్గన్‌లోని అనేక పెద్ద నగరాలపై పాక్ సైన్యం వైమానిక, బాంబు దాడులకు దిగింది. బహిరంగ యుద్ధం ప్రారంభమైనట్టు ఇస్లామాబాద్ ప్రకటించింది. సరిహద్దుల వెంబడి వివిధ విభాగాల్లో తాలిబన్ పోస్ట్‌లు, ప్రధాన కార్యాలయాలు, ఆయుధ డిపోలపై వైమానిక, భూ దాడులను నిర్వహించినట్టు పాకిస్థాన్ అధికారిక మీడియా వర్గాలను ఉటంకిస్తూ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమ సైన్యం భీకర దాడులతో భయపడిపోయిన తాలిబన్లు .. తమ పోస్టుల వద్ద తెల్లజెండాలు పట్టుకుని ఊపారని నివేదించింది. అంతకు ముందు గురువారం రాత్రి పాకిస్థాన్‌పై తాలిబన్ సైన్యం భీకర దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా, పాక్ దాడులతో రగిలిపోయిన తాలిబన్లు.. ప్రతీకారంగా ఆత్మాహుతి దళాలను సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు అఫ్గన్‌లోని నంగర్‌హార్‌కు చెందిన ప్రభుత్వ మీడియా బఖ్తర్ న్యూస్ ఏజెన్సీ ఆత్మాహుతి దళం ఫోటోను పంచుకుంది. బాంబర్లు పేలుడు పదార్థాలు ఉన్న దుస్తులు, కారు బాంబులతో ప్రధాన లక్ష్యాలపై దాడులకు సిద్ధంగా ఉన్నారని అఫ్గన్ భద్రతా వర్గాలు చెప్పినట్లు పేర్కొంది.

పాకిస్థాన్ సరిహద్దుల్లో డ్యూరాండ్ రేఖ వెంబడి పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రావిన్సులు సహా పలు ప్రాంతాల్లో తీవ్రమైన దాడులు, ప్రతీకార చర్యలు కొనసాగుతున్నట్టు తాలిబన్ డిప్యూటీ అధికార ప్రతినిధి హమదుల్లా ఫిత్రాత్ పేర్కొన్నారని తెలిపింది.

మరోవైపు, ఇరు దేశాలూ ప్రాణనష్టంపై పొంతనలేని లెక్కలు వెల్లడించడం గమనార్హం. తమ దాడిలో 133 మంది తాలిబన్ సైనికులు హతమయ్యారని, మరో 200 మందికిపైగా గాయపడ్డారని, 27 పోస్ట్‌లను ధ్వంసం చేశామని పాకిస్థాన్ ప్రకటించింది. అటు తాలిబన్లు కూడా 55 మంది పాక్ సైనికులు చనిపోయారని, 19 పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నంగర్‌హార్‌లో తమ సైనికులు 8 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 11 మంది గాయపడ్డారని, 13 మంది పౌరులకు గాయాలైనట్టు వెల్లడించారు.

అఫ్గన్‌లో తాలిబన్లే లక్ష్యంగా జరిపిన వైమానిక దాడుల అనంతరం కాందహార్ గగనతలంలో పాక్ వైమానిక దళ యుద్ధ విమానాలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు పీటీవీ పేర్కొంది. ఎటువంటి దాడులనైనా ఎదుర్కొడానికి పాక్ సాయుధ బలగాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది. కాగా, తమ సహనం, ఓపిక ముగిశాయని, అఫ్గన్‌తో బహిరంగ యుద్ధం ఆరంభమైందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ముహమూద్ తెలిపారు.

తమ భూభాగంలో ఉగ్రవాదాన్ని తాలిబన్లు ప్రోత్సహిస్తున్నారని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను ఖండించిన తాలిబన్ ప్రభుత్వం.. అది పాక్ అంతర్గత భద్రత వైఫల్యమని స్పష్టం చేసింది. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో పరిస్థితి ఉప్పు నిప్పులా ఉంది.

# పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చేశాం



## ప్రకటించుకున్న అఫ్గాన్..!

న్యూఢిల్లీ : పాక్- అఫ్గాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరుదేశాల సరిహద్దుల్లో భీకర దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ గగనతలంలోకి ప్రవేశించిన పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చివేశామని అఫ్గాన్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ భద్రతా దళాలను ఉటంకిస్తూ అక్కడి మీడియా తెలిపింది. పాక్ కు చెందిన ఓ యుద్ధ విమానం కాలిపోతున్న దృశ్యాలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరోవైపు.. అఫ్గాన్ దళాలకు దీటుగా తమ సైన్యం స్పందిస్తోందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దురాక్రమణలను అణిచివేసే సామర్థ్యం తమ సైన్యానికి ఉందన్నారు.

**భారత్‌పై నిందలు వేసిన ఖవాజా..**

ఓవైపు సరిహద్దుల్లో దాడులు కొనసాగుతుండగా.. పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్ లక్ష్యంగా నోరుపారేసుకున్నారు. అఫ్గాన్ భారతదేశంలో ఓ కాలనీగా మారిపోయిందని ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తాలిబన్లు ప్రపంచంలోని ఉగ్రవాదులందరినీ సమీకరించి ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్నారని ఆరోపించారు. స్నేహపూర్వక మార్గాలతో ఇరుదేశాల మధ్య స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ ఆ దేశం భారత ప్రతినిధిగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. పాక్‌పై జరుగుతున్న దాడులకు తమ దళాలు దీటుగా స్పందిస్తున్నాయన్నారు.

# అఫ్గాన్ పై యుద్ధం ప్రకటించిన పాక్..

## నగరాలపై వైమానిక దాడులు



ఇస్లామాబాద్ : పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఫ్గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు.

ఆపరేషన్ గజబ్ లిల్ హక్..

గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది.

పాకిస్థాన్‌పై అఫ్గానిస్థాన్ దాడులు


అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది.




# ఉగాదికి ముందే

# 3 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు

● 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తాం ● వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట
● రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ● వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే
● గృహ నిర్మాణం, వ్యవసాయరంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణం పై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తిచేసి ఇస్తామన్నారు. 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

ఉద్యాన పంటల్లో రాయలసీమను నెంబర్‌వన్ : అనంతరం వ్యవసాయరంగ బడ్జెట్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యాన పంటల్లో ప్రపంచంలోనే రాయలసీమను నెంబర్‌వన్‌గా చేస్తామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల దిగుబడుల్ని 400 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు.

వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్ధతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే.. వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం.ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు అని సీఎం చంద్రబాబు తెలిపారు.వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతుందన్నారు.

ఏపీ హైకోర్టు తొలి మహిళా

## సీజేగా జస్టిస్ లీసా గిల్ !

● తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియామకం
● కేంద్రానికి జస్టిస్ లీసా గిల్ పేరును సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం
● ప్రస్తుతం పంజాబ్ -హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ లీసా


Justice Lisa Gill



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) సరికొత్త చరిత్రకు సిద్ధమవుతోంది. ఏపీ హైకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా (సీజే) జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి కీలక సిఫారసు చేసింది. ప్రస్తుతం ఆమె పంజాబ్ – హర్యానా హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కేంద్రం నుంచి అధికారిక ముద్ర పడడమే తరువాయి, ఆమె అమరావతిలో బాధ్యతలు చేపట్టనున్నారు.సాధారణంగా ఒక ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ చేసిన తర్వాత కొత్తవారి నియామకం జరిగేది. కానీ, ఈసారి సుప్రీంకోర్టు కొలీజియం తన పనితీరులో కీలక మార్పు తెచ్చింది. ప్రస్తుత సీజేలు రిటైర్ కావడానికి రెండు నెలల ముందే వారి వారసుల పేర్లను కేంద్రానికి పంపిస్తోంది. న్యాయపాలనలో ఎక్కడా విరామం లేకుండా చూడటం, పరిపాలనాపరమైన జాప్యాన్ని నివారించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన కారణం. మరోవైపు, మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారిని కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ ధర్మాధికారి ప్రస్తుతం మధ్యప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు.

## నేడు అనకాపల్లికి మంత్రి నారా లోకేశ్




**ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ నెల 28 వ తేదీ అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం యలమంచిలి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద బ్లూజెట్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.20 సీతపాలెం వద్ద ఏర్పాటుచేసిన వేదికలో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్స్‌తో మంత్రి నారా లోకేశ్ సమావేశం అవుతారు.

వ్యవసాయంలో ఆధునిక

## సాంకేతికత వినియోగం


వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఏపీ అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ పై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగించారు. వ్యవసాయంలో డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 11.64 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. ఈ సంవత్సరం 16 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు సమాచారాన్ని అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతన్నా మీకోసం పేరుతో ఇటీవల వారోత్సవాలు నిర్వహించామన్నారు. 22.5 లక్షల పంపుసెట్లకు పగటిపూట 9 గంటల విద్యుత్ అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ కోసం రూ.13,720 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు.వరి, చెరకు వంటి పంటలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 31.21 లక్షల హెక్టార్లు కాగా, 33.03 లక్షల హెక్టార్లు సాగు జరిగిందన్నారు. రబీలో 22.08 లక్షల హెక్టార్లు సాగైందని తెలిపారు. యాంత్రీకరణ, డిజిటలైజేషన్‌పై దృష్టి సారించామని చెప్పారు. గతేడాది చాలా పంటల ధరలు తగ్గిపోయాయని, పొగాకు వంటి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చరిత్ర సృష్టించామని చెప్పారు. మిర్చి ధర తగ్గినప్పుడు జగన్ గుంటూరు వెళ్లి ఆందోళన చేశారని, కానీ ఈ ఏడాది ధర పెరిగినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశంసించాలి కదా అని వ్యాఖ్యానించారు. ష్రింప్ ఎక్స్‌పోర్టుల్లో అమెరికా సుంకాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అనుకున్నామని, కానీ ఇప్పుడు సుంకాలపై రిలాక్సేషన్ వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ హార్టికల్చర్ చేసేందుకు ముందుకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## వైసీపీ హయాంలో గృహనిర్మాణశాఖ నిర్వీర్యం

మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి గృహనిర్మాణం, ప్రజాసంబంధాలు, సమాచార శాఖలపై మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2019–24 మధ్య గృహనిర్మాణ శాఖ నిర్వీర్యమైపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పట్టుమని 100 మంది కూడా ఒక కాలనీలో నివసించే పరిస్థితి లేదన్నారు. 4 లక్షల ఇళ్లను గతంలో అధికారంలో ఉండగా పూర్తి చేశామని తెలిపారు. 2 లక్షల 26 వేల టిడ్కో ఇళ్లు పూర్తయినా పంపిణీ చేయకుండా జగన్ పేదల సొంతింటి కలను ఛిద్రం చేశారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో 70–80 శాతం ఇళ్లు ఖాళీగా ఉన్నాయని.. చివరకు అవి నిరర్థక ఆస్తులుగా మిగిలిపోతున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల ఇళ్లు నిరర్థకంగా మిగిలాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 20 నెలల్లోనే 3 లక్షల ఇల్లు ప్రారంభించిందని తెలిపారు. ఉగాదికి మరో 5 లక్షల ఇళ్లు ప్రారంభించాలని నిర్ణయించామని తెలిపారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద రూ.900 కోట్ల బకాయిలు జగన్ ఇవ్వలేదన్నారు. స్థలాలు, ఇళ్లకు దరఖాస్తులు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎన్ని ప్లాట్‌లు ఖాళీగా ఉన్నాయో చూసి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 2019–24 మధ్య అవినీతిని విచారించి, పేదలకు సొంతింటి కల నెరవేర్చుతారని అనుకుంటున్నామని అన్నారు. హౌసింగ్‌కు రూ.6,350 కోట్లు కేటాయించడం ఆనందించదగ్గ విషయమని కాల్వ శ్రీనివాసులు చెప్పారు.

## ఉత్తరాంధ్రకు భారీ ఔషధ తయారీ కంపెనీ

● రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్ ● రూ.2,300 కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ
● ఈ ప్రాజెక్టు ద్వారా 1,750 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు ● మొత్తం 102.48 ఎకరాల భూమిని కేటాయించిన ప్రభుత్వం
● నేడు మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికల్లో భాగంగా మరో భారీ పరిశ్రమ ఏర్పాటవుతోంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బ్లూ జెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ (బీజేహెచ్ఎల్) తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రూ.2,300 కోట్ల భారీ పెట్టుబడితో రానున్న ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ నెల 28 వ తేదీ (ఈ రోజు) శంకుస్థాపన చేయనున్నారు.మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న బ్లూ జెట్ హెల్త్‌కేర్, శాస్త్ర ఆధారిత ప్రత్యేక ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల తయారీలో జాతీయ స్థాయిలో మంచి పేరున్న సంస్థ. ఈ సంస్థ రాంబిల్లి సెజ్‌లో ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధిలోని సీతపాలెం వద్ద 102.48 ఎకరాల భూమిని కేటాయించింది. ఎకరాకు రూ.40 లక్షల చొప్పున భూమిని కేటాయించడంతో పాటు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అదనపు ప్రోత్సాహకాలను కూడా మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సంస్థ మొత్తం రూ.2,300 కోట్ల పెట్టుబడిని దశల వారీగా పెట్టనుంది. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1,750 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. 2028–29 ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాలని బ్లూ జెట్ హెల్త్‌కేర్ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ భారీ పెట్టుబడి రాకతో స్థానిక పారిశ్రామిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ప్రధాన పరిశ్రమకు అనుబంధంగా అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటై పరోక్షంగా మరికొందరికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీ రంగంలో ఒక కీలక గమ్యస్థానంగా మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## యూనివర్సిటీల్లో మ్యాన్‌పవర్ ఆడిట్

● 30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు
● గత ప్రభుత్వంలో వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేసింది ● ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ ● ఏయూను తిరిగి టాప్-10 ర్యాంకుల్లోకి తీసుకురావడమే లక్ష్యం ● రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు.శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ సిటీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని, వర్సిటీలోని వివిధ వసతి గృహాలు, విభాగాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన సిబ్బంది, ఎన్ఎంఆర్, 28రోజుల వేతన ఉద్యోగులను కనీస వేతన శ్రేణి ఉద్యోగులుగా (ఎంటిఎస్) పరిగణించడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ... ఏపీలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా వివిధ పోస్టుల్లో నియమించుకున్నారు. దానిపై ఇప్పుడు ప్రత్యేకంగా మ్యాన్ పవర్ ఆడిట్ నిర్వహిస్తున్నాం'అని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు.రాబోయే 30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అనర్హులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్ట్, ఎంటిఎస్ సిబ్బంది రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మ్యాన్ పవర్ ఆడిట్ తర్వాత ఫైనాన్స్ తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటాం అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఆ నివేదిక రాబోయే 45రోజుల్లో వస్తుంది...ఆ రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రావర్సిటీ 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 29వ ర్యాంక్‌లో ఉండగా...2023నాటికి 76వ ర్యాంక్‌కు పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 41వ ర్యాంకుకు తెచ్చాం. ఇప్పుడు టాప్ –10లోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం'అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం యూనివర్సిటీ కేటగిరిలో 2019లో 16వ ర్యాంకులో ఉండగా...2023నాటికి 43వ ర్యాంకుకు పడిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025లో 23వ ర్యాంకుకు తెచ్చాం. వందేళ్ల ఉత్సవాలను ఘనంగా జరపాలని గౌరవ సభ్యులు కోరారు. రేపు విశాఖ పర్యటనలో వీసీని కలిసి కార్యక్రమ నిర్వహణపై సమీక్షిస్తా. సభ్యులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఘనంగా శతాబ్ది ఉత్సావాల నిర్వహణకు చర్యలు చేపడతామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

## రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా 'నంది నాటకోత్సవాలు'



● క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి
● రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు
● ఎఫ్.డీ.సీ పై సమీక్షా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ ని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొ రేషన్ల సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఎఫ్.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథన్, ఇతర అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ, థియేటర్ అవార్డులు మరియు కందుకూరి పురస్కారాలను త్వరలోనే నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జ్యూరీ ఏర్పాటు, వేదికలు, తేదీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించేలా నూతన ఫిల్మ్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో షూటింగ్ జరుపుకునే చిత్రాలలో ఆయా పర్యాటక ప్రాంతాల పేర్లను తెరపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ–రికార్డింగ్ స్టూడియోల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక డేటా బ్యాంక్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటు విషయమై ఇప్పటికే పలు దఫాలు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించగా వారు సానుకూలంగా స్పందించారని మంత్రి దుర్గేష్ అధికారులకు వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ, థియేటర్ అవార్డులు మరియు కందుకూరి పురస్కారాలను త్వరలోనే నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జ్యూరీ ఏర్పాటు, వేదికలు, తేదీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించేలా నూతన ఫిల్మ్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో షూటింగ్ జరుపుకునే చిత్రాలలో ఆయా పర్యాటక ప్రాంతాల పేర్లను తెరపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ–రికార్డింగ్ స్టూడియోల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. యానిమేషన్, డిజిటల్ మీడియా, ఓటీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఇందుకోసం త్వరలోనే చేపట్టాలన్నారు.

## దృఢంగానే ఉన్న టిడ్కో ఇల్లు

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు




ఏపీస్టేట్ బ్యూరో, అమరావతి గత ప్రభుత్వం పేదల కోసం కట్టించిన టిడ్కో ఇళ్ళను గాలికి వదిలేసినా ఇప్పటికీ ధృడంగా ఉన్నాయని అసెంబ్లీలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కింద రాష్ట్రంలో 17 లక్షల 63 వేల 760 గృహాలు నిర్మించడమే లక్ష్యమని తెలిపారు. షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన టిడ్కో ఇళ్లు ఐదేళ్లు గాలికి వదిలేసినా ధృడంగా ఉన్నాయని.. ఎవరైనా టిడ్కో ఇళ్లలోకి చేరకపోతే వాటిని వేరేవారికి కేటాయించాలని సూచించారు. చిలకలూరిపేటలో 241 ఎకరాలు కొని 3 నుంచి 5 లక్షల రూపాయలు ఇస్తామని చెక్కులు తీసుకున్నారని.. బాధితులు మాజీ మంత్రి రజనీపై కోర్టుకు వెళ్లి డబ్బులు వసూలు చేశారని చెప్పారు. టిడ్కో ఇళ్లలో లిఫ్ట్ సౌకర్యం కల్పించడంపై ముఖ్యమంత్రి ఆలోచించాలని ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.

రైతు బలపడితేనే...

## రాష్ట్రానికి ఆర్థిక బలం

అసెంబ్లీలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలే ప్రాణాధారం అని స్పష్టం చేస్తూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరిసాంబశివరావు అసెంబ్లీలో విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. రైతు బలపడితేనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలపడుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్లు కేటాయించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో .రైతు సంక్షేమానికి భారీ నిధులు....రాష్ట్రంలోని 46 లక్షల 86 వేల మంది అన్నదాతలకు "అన్నదాత సుఖీభవ" కింద ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున సహాయం అందించేందుకు గత ఏడాది రూ.6,309 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.6,600 కోట్లు పొందుపరిచారని వివరించారు.27 లక్షలకు పైగా వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం రూ.13,700 కోట్లు కేటాయించడాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రస్తావించారు.ఇతర కేటాయింపులు..ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లకు పైగా ప్రభుత్వం కేటాయించిందన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ రూ.139 కోట్లు,పశు సంవర్ధక శాఖ రూ.1,121 కోట్లు,మత్స్యశాఖ రూ.523 కోట్లు ప్రకృతి వ్యవసాయం రూ.48,341 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది 53752 కోట్లు కేటాయించారని దాదాపు 11.2 శాతం బడ్జెట్ పెంపు జరిగిందన్నారు. ఇది కేవలం అంకెల పెరుగుదల కాదని, రైతాంగంపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉన్న కట్టుబాటు అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి భారీ నిధులు....రాష్ట్రంలోని 46 లక్షల 86 వేల మంది అన్నదాతలకు "అన్నదాత సుఖీభవ" కింద ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున సహాయం అందించేందుకు గత ఏడాది రూ.6,309 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.6,600 కోట్లు పొందుపరిచారని వివరించారు.27 లక్షలకు పైగా వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం రూ.13,700 కోట్లు కేటాయించడాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రస్తావించారు.ఇతర కేటాయింపులు..ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లకు పైగా ప్రభుత్వం కేటాయించిందన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ రూ.139 కోట్లు,పశు సంవర్ధక శాఖ రూ.1,121 కోట్లు,మత్స్యశాఖ రూ.523 కోట్లు ప్రకృతి వ్యవసాయం రూ.208 కోట్లు, జలవనరులు, నీటి నిర్వహణ రూ.14,276 కోట్లు,పంటల బీమా రూ.250 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.



# కలర్స్

LIFE IS A RAINBOW



## తెలంగాణలో

# ఎప్ సెట్ రద్దు?

### తెలంగాణ విద్యా విధానం-2026 నివేదిక

### కేజీ టు పీజీ వరకు ఇంగ్లీష్ మీడియంలోనే బోధన

**విద్యార్థులకు నర్సరీ మొదలుకొని పీజీ వరకు ఆంగ్లంలోనే బోధించాలని తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మాసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఎప్ సెట్‌ను రద్దు చేయాలని తెలిపింది. బడ్జెట్‌లో విద్యకు 18 శాతం కేటాయించాలని కమిషన్ పేర్కొంది. నూతన విద్యా విధానంపై విద్యా కమిషన్ రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**

14 నెలల పాటు అమెరికా, వియత్నాం, మలేసియా దేశాల్లో తిరిగి.. అక్కడి ఉత్తమ విద్యా విధానాల్ని అధ్యయనం చేసి, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బడుల నుంచి ఇంజినీరింగ్ కాలేజీల వరకు అన్ని సంస్థలనూ పరిశీలించి, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి.. అప్పుడు ఈ రిపోర్టును చేశారు. షాకింగ్ విషయమేంటంటే.. మన తెలంగాణ ప్రభుత్వ బడుల్లో 10వ తరగతి విద్యార్థుల్లో కొందరు.. 5వ తరగతి పుస్తకాలు కూడా చదవలేకపోతున్నారని తెలిసింది. 1920 ప్రభుత్వ స్కూళ్లలో ఒక్క విద్యార్థి కూడా లేడు. అంటే.. అవి పేరుకే స్కూళ్లుగా ఉన్నాయన్నమాట. 36 శాతం ప్రైమరీ స్కూళ్లలో ఒక్క టీచరే ఉన్నారు. యూనివర్సిటీల్లో 80 శాతం టీచింగ్ స్టాఫ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 86 శాతం కాలేజీలకునాక్ గ్రేడింగ్ లేదు. ఇవన్నీ చూస్తే మీకు ఏమనిపిస్తోంది.. మన విద్యా వ్యవస్థలో చాలా మార్పులు రావాలి అనిపిస్తోందా? సహజమే. సీఎందీ ఇదే ఫీలింగ్.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి విద్యా సంస్కరణలు చెయ్యడం అంటే చాలా ఇష్టం. ప్రధానంగా ఆయన.. అందరూ బాగా చదువుకోవాలి అని కోరుకుంటారు. తనకు ఇంగ్లీష్ సరిగా రాదనీ.. కానీ.. విద్యార్థులు ఇంగ్లీష్ బాగా నేర్చుకోవాలని ఆయన అప్పుడప్పుడూ అంటున్నారు. నిజానికి ఆయనకు ఇంగ్లీష్ బాగానే వచ్చు. కానీ అలా తనను తాను తక్కువ చేసుకుంటూ.. డౌట్ టు ఎర్త్ ఉంటుంటారు. అది అలా ఉంచితే.. తెలంగాణ విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలి అనే అంశంపై విద్యా కమిషన్ ఫిబ్రవరి 26న అతిపెద్ద రిపోర్టును సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చింది. కమిషన్ చైర్మన్ అకునూరి మురళి అధ్వర్యంలో సభ్యులు పి.ఎల్. విశ్వేశ్వర్ రావు, చారుకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి ఈ నివేదికను సీఎంకు ఇచ్చారు. ఇలా వాళ్లు బాగానే ఇచ్చేశారు. ఇప్పుడు దాన్ని ఇంప్లిమెంట్ చెయ్యడం, చెయ్యకపోవడం అనే అది పెద్ద సవాలు సీఎం ముందు ఉంది.

**విద్యా విధానంపెల :**

ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం



ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆకునూరి మురళి చైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు పలు సిఫారసులు చేస్తూ తెలంగాణ విద్యా విధానం-2026ను రూపొందించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కమిషన్ సీఎం రేవంత్‌రెడ్డికి అందించింది. ఇందులోని వివరాలను చైర్మన్ మురళీ సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

86 శాతం టీచింగ్ పోస్టులు ఖాళీ : పైతరగతి విద్యార్థులు కింది తరగతిలోని పుస్తకాలను కూడా చదవలేకపోతున్నట్లు కమిషన్ గుర్తించింది. విద్యార్థులే లేని బడుల సంఖ్య 1920 ఉన్నాయని, దేశంలోనే రెండో స్థానంలో ఉన్నట్లు నివేదికలో పేర్కొంది. 82 శాతం పాఠశాలల్లో మల్టీ గ్రేడ్ టీచింగ్ ఉందని, 36 శాతం ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క టీచర్ మాత్రమే ఉన్నారని పేర్కొంది. నాణ్యమైన పాఠశాల విద్యలో మన ర్యాంకు 26వ స్థానంలో ఉందని, విశ్వవిద్యాలయాల్లో 86 శాతం టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపింది.

**బోధన ఆంగ్ల మాధ్యమంలోనే :**

అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న విద్యా కమిషన్ తెలంగాణ విద్యా విధానంలో పలు సిఫార్సులు చేసింది. విద్యా విధానంలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలను ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు 1,500 మంది విద్యార్థులతో, అన్ని మౌలిక సదుపాయాల కలిగిన క్యాంపస్, బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపింది. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని సూచించింది. ఒకటో తరగతి నుంచి పీజీ వరకు విద్యా బోధన ఆంగ్ల మాధ్యమంలోనే ఉండాలని, త్రిభాషా విధానం సైతం ఒకటో తరగతి నుంచే ఉండాలని కమిషన్ సిఫార్సు చేసింది. మధ్యాహ్న భోజనాన్ని కళాశాల వరకు విస్తరించాలని కమిషన్ సూచించింది. విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులందరికీ బీఎడ్ తప్పనిసరి చేయాలంది.

**నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలు :**

ప్రీప్రైమరీ స్కూళ్లల్లో తప్పనిసరిగా ఉండాలి. తెలంగాణ పబ్లిక్ స్కూల్ అనే కొత్త విధానం తేవాలని సూచించాం. ఇలాంటివి ప్రతి మండలానికి సగటున 3 పాఠశాలలు పెడితే బాగుంటుంది. ఒక్కో స్కూల్‌లో 1500 మంది పిల్లలు ఉండాలి. దీనిలో నర్సరీ నుంచి 12 తరగతి వరకు అందుబాటులో ఉండాలి. విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు ఉండాలి. వీటిలో 52 అంశాలు తప్పని సరిగా ఉడాలి. ఒకటో తరగతి నుంచి 3



భాషలనూ అలవాటు చేయాలి. నర్సరీ నుంచి పీజీ వరకు బోధన ఇంగ్లీష్ మీడియంలోనే ఉండాలి. -అని విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, అన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు : ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాలలో వచ్చిన ఉత్తమ ఫలితాలను కమిషన్ నివేదికలో పొందుపర్చింది.

ఆరుట్ల పాఠశాల తరహాలో రాబోయే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో 400 తెలంగాణ పబ్లిక్ స్కూల్ను ఏర్పాటు చేయాలని సూచించింది. ఏటా 400 తెలంగాణ పబ్లిక్ పాఠశాలను ఏర్పాట చేసుకుంటే పోతే 2031 నాటికి 2,000 పాఠశాలలవుతా యంది.తప్పుదోవ పట్టించే ప్రకటనలపై నియంత్రణ : ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పడటంతో పాటు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని కమిషన్ అభిప్రాయపడింది. ఈ కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లను నియంత్రించడానికి చట్టంలో సవరణలు తీసుకురావాలని విద్యార్థులు, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేలా ఇచ్చే ప్రకటనలపైనా నియంత్రణ అవసరమని కమిషన్ సిఫార్సు చేసింది. ఎస్సెస్సీ బోర్డును ఇంటర్మీడియెట్‌లో విలీనం : 12వ తరగతిలో మాత్రమే బోర్డు ఎగ్జామ్ నిర్వహించాలని ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్ సెట్ ను రద్దు చేసి 12వ తరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించాలని కమిషన్ సూచించింది. బడ్జెట్‌లో 18శాతం విద్యకు కేటాయించడం వల్ల ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషన్ తెలిపింది. ఎస్సెస్సీ బోర్డును ఇంటర్మీడియెట్‌లో విలీనం చేయాలని సిఫారసు చేసింది. విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడానికి కనిష్ట ఉత్తీర్ణత 45 శాతానికి పెంచాలని స్పష్టంచేసింది. యూజీ, పీజీ కనీస ఉత్తీర్ణతను 50శాతానికి పెంచాలని సూచించింది. ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఫీజులను నియంత్రించాలని విద్యా కమిషన్ సిఫారసు చేసింది.

**విద్య వెంకట్**


**తెలంగాణ బ్యూరో ప్రతినిధి - 93916 18181**

## రిపోర్టులో కీలక సిఫార్సులు

- స్కూల్ స్థాయిలో కనీస పాస్ మార్కులు 35 నుంచి 45 శాతానికి, ఉన్నత విద్యా సంస్థల్లో 35 నుంచి 50 శాతానికి పెంచాలి.
- 11వ తరగతి బోర్డు పరీక్షలు రద్దు చేయాలి. 10, 11, 12 తరగతుల్లో వరుస పరీక్షల వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది.
- ఈపీ సెట్ పరీక్ష రద్దు చేసి, ఇంజినీరింగ్, ఫార్మసీ, వెటర్నరీ కోర్సుల ప్రవేశాలు ఇంటర్ మార్కుల ఆధారంగానే ఇవ్వాలి.
- పాఠశాల విద్యా శాఖ, ఇంటర్ బోర్డులను రద్దు చేసి ఒకే బోర్డుగా విలీనం చేయాలి.
- విద్యా హక్కు చట్టం ను 3 (నర్సరీ) నుంచి 18 ఏళ్ల వయసుకు (నర్సరీ నుంచి) అమలు చెయ్యాలి. ప్రస్తుతం ఇది 6 నుంచి 14 ఏళ్ల వరకూ ఉంది.
- ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ ప్రమోషన్లు రద్దు చెయ్యాలి. 5 ఏళ్లకు ఒకసారి పనితీరును మూల్యాంకనం చేసి, ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలి. మెరుగు లేకపోతే 2 ఏళ్లు సమయం ఇచ్చి, అప్పటికీ మెరుగు లేకపోతే సర్వీసు నుంచి డిస్మిస్ చెయ్యాలి. కొత్త నియామకాలు చేపట్టాలి.
- నర్సరీ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు ఇంగ్లీష్ మీడియం బాధ్యతాపూర్వకంగా అమలు చేయాలి.
- అన్ని పాఠశాలల్లో త్రిభాషా సూత్రం (తెలుగు/ఉర్దూ + ఇంగ్లీష్ + హిందీ) అమలు చెయ్యాలి.
- అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, యుకేజీ, ఎల్ కేజీ తప్పనిసరి చేయాలి.
- విద్యా ప్రమాణాలు, సిబ్బంది నియామకం, వసతులు, పర్యవేక్షణ కోసం 'పాఠశాల జిల్లాలు' ఏర్పాటు చెయ్యాలి. మధ్యాహ్న భోజనం చెల్లింపులు వారానికి ఒకసారి ఉండాలి, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా మానిటరింగ్ చెయ్యాలి.
- ఐఐటి, జెఉఈఈ,నీట్ కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేసి, ప్రత్యేక అనుమతులు తప్పనిసరి చేయాలి.
- బి.ఈడి కోర్సు పునర్వ్యవస్థీకరణ: నర్సరీ-5వ తరగతి వరకు ప్రైమరీ బి.ఈడి, 6-12వ తరగతి వరకు సెకండరీ బి.ఈడి ఉండాలి. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ రద్దు చెయ్యాలి.
- యూనివర్సిటీల కార్యనిర్వాహక మండలి పునర్నిర్మాణం జరగాలి. ఇందుకు వీసీ అధ్యక్షత ఉండాలి.

వీసీ నియామకాలకు మాజీ సీఎస్ + 3 రిటైర్డ్ వీసీలతో సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఎంపిక చెయ్యాలి.

- యూనివర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్ రద్దు చేసి, డిమాండ్ ఉన్న కోర్సులను రెగ్యులర్ మోడ్‌కు మార్చాలి. విద్యార్థి ఎన్నికలు లింగ్డో కమిటీ సిఫార్సుల మేరకు చెయ్యాలి.
- అన్ని జిల్లాల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతో అనుబంధంగా హాస్టళ్లు ఏర్పాటు చెయ్యాలి.
- ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీలు వ్యాపార కేంద్రాలుగా మారితే రద్దు చేసి ప్రభుత్వంలో విలీనం చెయ్యాలి.
- పాలిటెక్నిక్స్, ఐటిఐ లను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుబంధం చేసి కోర్సు పూర్తి అయ్యాక ఉద్యోగాలు హామీ ఇవ్వాలి.





జాతీయ విద్యా విధానం లోని మంచి అంశాలు అమలు చేయాలి.

- అన్ని రెసిడెన్షియల్ విద్యా సంస్థలను ఒకే సంస్థగా చేసి తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ కింద విలీనం చేయాలి. గిరిజన సంక్షేమ శాఖ మినీ గురుకులాలు (1-5 తరగతులు) రద్దు చెయ్యాలి.
- రంగారెడ్డి జిల్లా అరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ మోడల్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చెయ్యాలి. (ఆరుట్లలో నమోదు 640 నుంచి 1605కి పెరిగింది. 694 మంది ప్రైవేటు స్కూల్స్ నుంచి వచ్చారు).

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నివేదికపై సానుకూలంగా స్పందించి, చట్టబద్ధతకు కావాల్సిన అంశాలు, వచ్చే సంవత్సరం నుంచి అమలు చేయదగిన వాటిని పరిశీలించాలని ప్రభుత్వ సలహాదారు కేశవరావు నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. తదుపరి విద్యా సంవత్సరం (2027) నుంచి సిఫార్సుల అమలు జరుగుతుందని కమిషన్ చైర్మన్.. తెలిపారు.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల తరహాలో నిర్మించాలి. వీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలి.

హైదరాబాద్ లోని భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలి.

క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో ఎటువంటి రాజీ పడకూడరాదు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవసరమైన వసతుల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

కృత్రిమ మేథ ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచి దాని బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలి. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి.

సాంకేతిక విద్యా విధానంలో అందుకు అనుగుణమైన మార్పులను తీసుకురావాలి. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలి.

బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ప్రతి విద్యార్థికి పాలు అందజేయాలి. పాలను విజయా డెయిరీ నుంచి సేకరించాలి. విద్యార్థులకు ఎన్ని క్యాలరీలు అందజేస్తున్నామనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి.

పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి కిట్ అందజేయాలి. ఆ కిట్ లో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలి. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చాలి.

పాలిటెక్నిక్ కళాశాలలు, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలి. కాలం చెల్లిన కోర్సులను తొలగించాలన్నారు. పాలిటెక్నిక్, ఏటీసీల్లో కోర్సులు పూర్తి చేసిన వారికి వెంటనే వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలి.

రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలకు నిధులు కేటాయిస్తాం. ఇప్పటికే ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మిగతా వర్సిటీలకు ఎంత నిధులు అవసరమనే దానిపై నివేదిక సమర్పించాలి.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు సంబంధించి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల ఫీజు రెగ్యులేటరీ మానిటరింగ్ కమిషన్ తమ నివేదికలోని అంశాలను ముఖ్యమంత్రి గారి ముందుంచారు. వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలు, తెలంగాణలో తీసుకోవాల్సిన అంశాలను వివరించారు.

వివరాలు తెలుసుకున్న అనంతరం జిల్లా స్థాయిలో కలెక్టర్, డీఈవోల నేతృత్వంలో పాఠశాలలను పరిశీలించి ఫీజుల నిర్ణయంపై నివేదిక సమర్పించాలి.

దీన్ని తెలంగాణ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికే నివేదికగా పరిగణిస్తున్నారు. దీన్ని సరిగ్గా ఇంప్లిమెంట్ చేస్తే.. తెలంగాణ విద్యావ్యవస్థలో సరికొత్త ప్రమాణాలను చూడగలం.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

**సెంచరీతో రాణించిన జార్జియా వోల్ - ప్రతికా, హర్మన్ హాఫ్ సెంచరీలు వృథా**

**ఇంకో మ్యాచ్ ఉండగానే సిరీస్ ఆసీస్ కైవసం - ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్‌పై వరుసగా రెండో విజయం**

సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచీఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్‌నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు.

తాజా విజయంతో ముడు వన్డేల సిరీస్‌ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.



# సచిన్ వెసర్స్ కోహ్లి

**ఇద్దరిలో ఎవరు బెస్టంటే... కోహ్లి అద్భుత వివరణ**



సచిన్ వెసర్స్ కోహ్లి.. ఈ ఇద్దరిలో ఎవరు బెస్ట్ అనే ప్రశ్న చాలా మంది అభిమానులకు వచ్చే ఉంటుంది. ఎప్పటి నుంచో జరుగుతున్న ఈ చర్చకు ముగింపులేదు. కానీ.. విరాట్ మాత్రం తాను సచిన్ ఫ్యాన్ అని చెప్పుకుంటాడు. మరోసారి సచిన్ అంశంపై కోహ్లి కీలక వ్యాఖ్యలు చేశాడు. కాగా, ఇద్దరూ వేర్వేరు యుగాల్లో, వేర్వేరు సవాళ్లను ఎదుర్కొన్నారు. సచిన్ టెండుల్కర్ యుగంలో క్రికెట్ మామూలుగా ఉండేది కాదు.. ఒకే బంతితో రివర్స్ స్వింగ్‌ను ఎదుర్కోవడం అప్పట్లో సాధారణ విషయం కాదు. ఆ పరిస్థితుల్లోనూ సచిన్ అద్భుతంగా రాణించాడు. మరోవైపు విరాట్ కోహ్లి చేజింగ్‌లో చూపించిన ఆధిపత్యం అంతా ఇంతా కాదు.. ముఖ్యంగా వన్డేల్లో విరాట్ స్థిరత్వం ఆధునిక క్రికెట్‌లో అరుదైన స్థాయిగా అభివర్ణిస్తారు. వాస్తవానికి.. 1990లలో భారత జట్టు తరచుగా టెండూల్కర్‌పైనే ఆధారపడేది.. చాలా మ్యాచ్‌లు సచిన్ ఒంటరిగా గెలిపించేవాడు. అలాగే కోహ్లి కూడా ఎన్నో సంవత్సరాలు అదే బాధ్యతలో మోశాడు.

అయితే.. తాజాగా ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ( ) జెర్సీలో కోహ్లి కనిపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఆ అఫిషియల్ ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో విరాట్ మాట్లాడుతూ.. "టెండూల్కర్ నుంచి ఒక విషయం తీసుకోవాలంటే? ఏం తీసుకుంటారు" అనే ప్రశ్నకు "." అని విరాట్ సింపుల్‌గా సమాధానమిచ్చాడు. 1999లో వెన్నునొప్పి తర్వాత టెండూల్కర్ తన ఆటను ఎలా మార్చుకున్నాడో కోహ్లి గుర్తుచేశాడు. భారీ షాట్లకు బదులుగా స్పిన్నర్లపై ల్యాప్ షాట్, ప్యాడిల్ స్వీప్‌లతో కొత్త మార్గం చూపించాడని.. ఆ సాఫ్ట్ ల్యాప్ షాట్ టెండూల్కర్‌కు ప్రత్యేకతగా మారిందని తెలిపాడు. "నేను టెండూల్కర్ నుంచి ఒక షాట్ తీసుకోవాలంటే.. అది ల్యాప్ షాట్. స్పిన్నర్లపై అంత సాఫీగా, ఎప్పుడూ తొందరపడకుండా ఆడేవాడు. నేను ఆ షాట్ ఆడేటప్పుడు గందరగోళంగా కనిపిస్తాను," అని కోహ్లి నవ్వుతూ అన్నాడు. ఈ వీడియో వైరల్‌గా మారింది. కొందరు అభిమానులు ఈ వీడియోపై కామెంట్స్ చేశారు. సచిన్ తనకన్నా మెరుగ్గా ఆడినట్లు విరాట్ కోహ్లి ఒప్పుకున్నాడని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.



# నాన్‌సెన్స్‌కు బ్యాట్‌తోనే సమాధానం

**ముందుకు సాగిపోండి సార్! - అభిషేక్‌పై యువీ ప్రశంసలు**



జింబాబ్వేపై కమ్‌బ్యాక్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన అభిషేక్- శిష్యుడిపై యువరాజ్ సింగ్ ప్రశంసలు- సోషల్ మీడియాలో స్టోరీ షేర్! టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్‌పై మేనేజ్‌మెంట్‌కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్, తన మెంటార్ యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు.

**ప్రదర్శననే మాట్లాడనివ్వు!**

ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్‌పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో అని ఇన్‌స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు.

అలాగే ఈ మ్యాచ్‌లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్‌పై కూడా యూవీ ప్రశంసలు కురిపించాడు. అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ముగించావు అని హార్దిక్‌ను ప్రశంసించగా, స్పీడ్‌స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు అని యువీ పోస్టు చేశాడు.

**యువీ కంటే అభికే పవర్ ఎక్కువ : పాక్ మాజీకి అశ్విన్ కౌంటర్**

ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. అభిషేక్‌కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్ లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో దీనిపై మాట్లాడాడు.

అభిషేక్‌పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్ తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఏ విధంగా అభిషేక్ మీకు స్లాగర్‌గా కనిపిస్తున్నాడు?. అతని ఆటతీరు గురించి మాట్లాడొచ్చు. కానీ, అలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. రీసెంట్‌గా జింబాబ్వేతో మ్యాచ్‌లో అతడి బ్యాటింగ్ సూపర్

తన మెంటార్ యువరాజ్ సింగ్ అని అందరికీ తెలుసు. కానీ యువరాజ్ కంటే అభిషేక్‌కే పవర్ ఎక్కువ. తాను బాదిన బంతి ఎంతో దూరం వెళ్తుంది. అయితే, అతడికి స్కిల్స్ లేవని కొందరు అనుకుంటారు. కానీ అభిషేక్ జింబాబ్వేపై తాజా మ్యాచ్‌లో అతడు అద్భుతమైన నైపుణ్యం దర్శించాడు అని అశ్విన్ అభిషేక్‌పై ప్రశంసలు కురిపించాడు. అయితే తన వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవ్వడంతో ఆమిర్ ఇప్పటికే దీనిపై సారీ చెప్పాడు.

**యువీ రికార్డ్ సమం**

కాగా, ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు హార్దిక్ పాండ్య, ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించారు. ఈ ఇద్దరూ యువరాజ్ సింగ్ రికార్డ్‌ను సమం చేశారు. సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధిక సిక్సు బాదిన బ్యాటర్లుగా యువీ రికార్డ్‌ను హార్దిక్, ఇషాన్ సమం చేశారు. 2007 ఎడిషన్‌లో యువీ 12 సిక్సు బాదగా, ప్రస్తుత టోర్నీలో హార్దిక్, ఇషాన్ ఇప్పటికే చెరో 12 సిక్సు బాదేశారు. ఇంకో సిక్స్ బాదితే యువీ రికార్డ్ బ్రేక్ అవుతుంది. అయితే పొట్టి కప్పులో అత్యధిక సిక్సు బాదిన భారత్ బ్యాటర్‌గా రోహిత్ శర్మ టాప్‌లో ఉన్నాడు. అతడు 2024లో 15 సిక్సు కొట్టాడు.

**2 ఓవర్లే అయినా..**

# మూడు ఓవర్లతో సమానం

చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా టీ20 వరల్డ్‌కప్ లో జింబాబ్వేతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ 256 పరుగుల భారీ స్కోర్ చేసినా.. జింబాబ్వే గట్టిగానే పోరాడింది. ఈ మ్యాచ్‌లో రెండు ఓవర్లు బౌలింగ్ చేసిన శివమ్ దూబె 23 ఎకానమీతో ఏకంగా 46 పరుగులిచ్చాడు. తన బౌలింగ్‌లో రెండు నోబాల్స్, 4 వైడ్స్ వేశాడు. ఓ బంతినైతే మ్యాచ్ జరుగుతున్న పిచ్ మీద కాకుండా.. పక్కనున్న పిచ్ పైకి అన్నట్లు వేశాడు. దీంతో బ్యాటర్‌తోపాటు, కామెంటేటర్లు కూడా ఆశ్చర్యపోయారు.

**12 కాదు 18!**

దూబె వేసింది రెండు ఓవర్లే అయినా.. ఎక్స్‌ట్రాలు కలిపితే మొత్తం 18 బంతులేశాడు. అంటే మూడు ఓవర్లతో సమానం. మొదటి ఓవర్‌లో 10, రెండో ఓవర్లో 8 బంతులు సంధించాడు. మొదటి ఓవర్లో 26 పరుగులిచ్చిన తర్వాత కూడా కెప్టెన్ సూర్య .. దూబె మీద నమ్మకంతో రెండో ఓవర్ ఇచ్చాడు. అయినా ఆ ఓవర్‌లోనూ భారీగా ఎ రుగులిచ్చాడు.

**వైవిధ్యమూ లేదు!**

శివమ్ దూబె మరీ వేగంగా బంతులేయలేదు! కనీసం బంతుల్లో వైవిధ్యమూ చూపలేకపోయాడు. ప్రతిసారీ ఆఫ్ వికెట్‌కు దూరంగా వేసే ప్రయత్నం చేశాడు. అవి చాలా వరకు వైడ్‌గా వెళ్లాయి. బ్యాటర్లు తనను రీడ్ చేసి ఆఫ్‌సైడ్ వైపు వచ్చి బౌండరీలు బాదుతున్నా.. లైన్ ఛేంజ్ చేయలేదు. ఆఖర్లో ఏదో ఒక వికెట్ దొరికింది కానీ.. అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ అయితే వేయలేదు! అలాగే ఫీల్డింగ్‌లోనూ నిర్లిప్తంగా కనిపించాడు. బౌండరీ దగ్గర ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో తన కళ్లముందే బంతి బౌండరీకి వెళుతుంటే.. కనీసం దాన్ని ఆపే ప్రయత్నమూ చేయలేదు.


**'అతడు ఆల్‌రౌండర్ కాదు..'**

శివమ్ దూబె కేవలం బ్యాటర్ మాత్రమే అని.. ఆల్‌రౌండర్ కాదని.. జింబాబ్వే మ్యాచ్‌కు ముందు టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. వాటిని జింబాబ్వే మ్యాచ్‌లో దూబె నిజం చేశాడు! 'శివమ్ దూబె.. అటాక్ చేస్తూ.. వికెట్లు తీసేందుకు ప్రయత్నించడం లేదు. నా దృష్టిలో అతడు బ్యాటర్ మాత్రమే. ఆల్ రౌండర్ కాదు. గంటకు కేవలం 120 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించే ఆల్‌రౌండర్‌తో మనకు పని లేదు. అతడు ఎక్కువగా పరుగులూ సమర్పించుకుంటున్నాడు' అని కైఫ్ అన్నాడు.

**'ఆత్మవిశ్వాసం లోపించింది'**

దూబె బౌలింగ్‌లో ఆత్మవిశ్వాసం లోపించిందని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. 'దూబె చివరి మూడు మ్యాచుల్లో ఏడు ఓవర్లు బౌలింగ్ చేసి, 113 పరుగులు సమర్పించుకున్నాడు. అతడి బౌలింగ్‌లో ఆత్మవిశ్వాసం కొరవడింది' అని ఆకాశ్ చోప్రా విశ్లేషించాడు. 'ఆరో బౌలర్ రెండు ఓవర్లలో ఏకంగా 46 పరుగులు సమర్పించుకున్నాడు. అతడు మరోసారి బౌలింగ్ చేస్తే భారత్ ఇబ్బంది పడుతుంది' అని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం అన్నాడు.

టీ20 ప్రపంచకప్‌లో ప్రస్తుతం టీమ్‌ఇండియా చావోరేవో తేల్చుకునే దశలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో దూబె బ్యాటింగ్‌లో తన ఫామ్‌ను కొనసాగిస్తూనే.. బౌలింగ్‌లో రిథమ్‌ను అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా అతడు లైన్ అండ్ లెంగ్త్, వైవిధ్యంపై దృష్టి పెట్టాలని క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు.



# అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట..

**● బుమ్రా, ట్రెంట్ బౌల్ట్‌లను వెనక్కి నెట్టి సరికొత్త చరిత్ర**



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ (34 వికెట్లు) రికార్డును అతను బద్దలు కొట్టాడు. 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఆ జట్టు ఓపెనర్ బ్రయన్ బెనెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన వారు విఫలమవడంతో జింబాబ్వే 184 పరుగులకే పరిమితమైంది. అర్ష్‌దీప్ మినహా మిగిలిన భారత బౌలర్లు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడం కొసమెరుపు. భారత్ సాధించిన ఈ విజయంతో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, గ్రూప్-1 నుంచి రెండో సెమీస్ బెర్త్ కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. ఆదివారం వెస్టిండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తే భారత్ అధికారికంగా సెమీస్ చేరుతుంది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసానికి సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలే ఫిదా అవ్వగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ స్వదేశీ బుమ్రాగా తన ముద్ర వేస్తున్నాడు. భారత్ ఇదే ఫామ్ కొనసాగిస్తే రెండోసారి టీ20 ప్రపంచ కప్ అందుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.



# ప్రత్యేక గ్లింప్స్‌తో 'ఉస్తాద్‌ భగత్‌ సింగ్‌'

పవర్‌స్టార్‌ పవన్‌ కళ్యాణ్‌ కథానాయకుడిగా కల్ట్‌ కెప్టెన్‌ హరీశ్‌ శంకర్‌ దర్శకత్వంలో రూపొందుతోన్న 'ఉస్తాద్‌ భగత్‌ సింగ్‌' చిత్రంపై అంచనాలు భారీస్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్ళేలా కొత్త పోస్టర్‌ విడుదలైంది. పవన్‌ కళ్యాణ్‌ హ్యాట్‌ ధరించి స్టైలిష్‌ గా కనిపిస్తున్న పోస్టర్‌, సోషల్‌ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన తక్షణమే పోస్టర్‌ వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రియులు పవన్‌ కళ్యాణ్‌ అద్భుతమైన లుక్‌ కి ఫిదా అవుతున్నారు. ఈ భారీ స్పందన మరోసారి ఈ చిత్రంపై ఉన్న అపారమైన క్రేజ్‌ను నిరూపించింది. ప్రారంభం నుంచే 'ఉస్తాద్‌ భగత్‌ సింగ్‌' నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రచార చిత్రాలు సంచలనంగా మారి, అన్ని సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్‌ అవుతూ భారీ బజ్‌ సృష్టించాయి. 'దేఖ్‌ లేంగే సాలా', 'ఆరా ఆఫ్‌ ఉస్తాద్‌' పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. పవన్‌ కళ్యాణ్‌ స్టైల్‌, స్క్రీన్‌ ప్రెజెన్స్‌కు విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ప్రతి పాట పవర్‌ స్టార్‌ ఆరాను మరింతగా ఆవిష్కరిస్తూ, అభిమానులను ఆకట్టుకుంటుంది. అన్ని వర్గాల నుంచి వెల్లువెత్తుతున్న ప్రేమాభిమానాలతో చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తోంది. తాజా పోస్టర్‌ అందరినీ విశేషంగా ఆకట్టుకొని, అంచనాలను తారాస్థాయికి తీసుకెళ్లింది. ఈ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, త్వరలోనే చిత్రానికి సంబంధించిన పవర్‌ప్యాక్డ్‌ 40 సెకన్ల గ్లింప్స్‌ను విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. ఈ ప్రత్యేక వీడియో ద్వారా చిత్రంలోని స్థాయి, తీవ్రత, మాస్‌ ఎలిమెంట్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ గ్లింప్స్‌ అభిమానులకు అసలు సిసలైన మాస్‌ విందుని అందించనుంది. దర్శకుడు హరీష్‌ శంకర్‌, 'ఉస్తాద్‌ భగత్‌ సింగ్‌'లో పవన్‌ కళ్యాణ్‌ను మునుపెన్నడూ చూడని మాస్‌ అవతార్‌లో చూపించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. అన్ని అంశాల మేళవింపుతో సంపూర్ణ వినోదభరిత చిత్రంగా ఇది రూపుదిద్దుకుంటోంది. రాక్‌స్టార్‌ దేవి శ్రీ ప్రసాద్‌ తన సంగీతంతో చిత్రానికి మరింత హై వోల్టేజ్‌ ఎనర్జీని అందిస్తున్నారు.



## స్పిరిట్‌ పవర్‌ ఫుల్‌ రోల్‌ లో వివేక్‌ ఒబెరాయ్‌

రెబల్‌ స్టార్‌ ప్రభాస్‌, సందీప్‌రెడ్డివంగా పాన్‌వరల్డ్‌ ప్రాజెక్ట్‌ స్పిరిట్‌ లో మరో బిగ్గెస్ట్‌ ఎట్రాక్షన్‌ చేరింది. ఈ చిత్రంలో పవర్‌ ఫుల్‌ పాత్రతో కనిపించబోతున్నారు వివేక్‌ ఒబెరాయ్‌. మేకర్స్‌ విడుదల చేసిన ఫస్ట్‌ లుక్‌లో ఒబెరాయ్‌ కమాండింగ్‌ స్క్రీన్‌ ప్రెజెన్స్‌తో, ఇంటెన్స్‌గా కనిపిస్తూ హై-స్టేక్స్‌ యూనివర్స్‌లో తన పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉండబోతోందో చూపించారు. విభిన్న పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన రాకతో కథలో కొత్త డైనమిక్‌ చేరింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో ఐశ్వర్య దేశాయ్‌ ను పరిచయం చేశారు మేకర్స్‌. ఆమె పాత్ర కథలో చాలా కీలకంగా ఉండబోతుంది. యానిమల్‌ సంచలన విజయం తర్వాత నిర్మాత భూషణ్‌ కుమార్‌, దర్శకుడు సందీప్‌రెడ్డివంగా మరోసారి బోల్డ్‌ క్రియేటివ్‌ విజన్‌తో "స్పిరిట్‌"ను రూపొంది స్తున్నారు. ప్రభాస్‌కు జోడిగా తృప్తి డిమ్రి కనిపించనున్నారు. గుల్షన్‌ కుమార్‌ ? టి -సిరీస్‌ సమర్పణలో, టి-సిరీస్‌ ఫిలిమ్స్‌, భద్రకాళి పిక్చర్స్‌ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కథ, ఎడిటింగ్‌, దర్శకత్వం మొత్తం సందీప్‌ రెడ్డి వంగా వహిస్తుండగా, భూషణ్‌ కుమార్‌, ప్రణయ్‌రెడ్డివంగా, కృష్ణ కుమార్‌, ప్రభాకర్‌ రెడ్డి వంగా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## హారర్‌ కామెడీ రుక్మిణి టీజర్‌

నిరంజన్‌, గ్రీష్మ నేత్రికా, ప్రియ జస్పర్‌, దీప్తి శ్రీరంగం హీరో హీరోయిన్స్‌గా జి. సినిమా బ్యానర్‌ పై నేలబల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, కట్టా గంగా ధర రావు నిర్మిస్తున్నరుక్మిణి. ఈ చిత్రానికి శ్రీమతి నేలబల్లి కుమారి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సరికొత్త హారర్‌ కామెడీ కథతో దర్శకుడు సింహాచలం గుడుపూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రాకింగ్‌ స్టార్‌ మంచు మనోజ్‌ చేతుల మీదుగా రుక్మిణి మూవీ టీజర్‌ విడుదల చేశారు. అనంతరం రాకింగ్‌ స్టార్‌ మంచు మనోజ్‌ మాట్లాడుతూ -రుక్మిణి సినిమా టీజర్‌ అద్భుతంగా ఉంది. ఈ సినిమాతో నిరంజన్‌ హీరోగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమా అతనికి మంచి సక్సెస్‌ ఇవ్వాలి. టీజర్‌ చూస్తుంటే డైరెక్షన్‌, డీవోపీ వర్క్‌, మ్యూజిక్‌ అన్నీ చాలా బాగున్నట్లు తెలుస్తోంది. రుక్మిణి సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌ అందరికీ నా బెస్ట్‌ విశెస్‌ అందిస్తున్నా అన్నారు. నిర్మాత కట్టా గంగాధర్‌ రావు మాట్లాడుతూ - మా రుక్మిణి మూవీ టీజర్‌ ను మంచు మనోజ్‌ రిలీజ్‌ చేయడం సంతోషంగా ఉంది. మోహన్‌ బాబుగారి సినిమాలకు అప్రెంటిస్‌గా వర్క్‌ చేయడంతో నా కెరీర్‌ మొదలైంది. ఈ మూవీ కథను



దర్శకుడు సింహాచలం చాలా బాగా చెప్పారు. అంతే బాగా రూపొందిస్తున్నారు. మా మూవీకి డీవోపీ వర్క్‌, అలాగే మ్యూజిక్‌ చాలా బాగుంటాయి. బీజీఎం మిమ్మల్ని ఆకట్టుకుంటంది అన్నారు.



## తొలిసారి పీఎం మోదీని కలిసిన విరోష్‌ జంట

ఎట్టకేలకు విజయ్‌ దేవరకొండ, రష్మిక మందన్న మూడు ముళ్ళు ఏడడుగులతో కుటుంబ సభ్యుల సమక్షంలో వేద పండితుల ఆశీర్వచనంలో ఒకటయ్యారు. ఇక వివాహం అనంతరం జరిగే రిసెప్షన్‌ కోసం ఈ జంట సిద్ధమయ్యింది. అందులో భాగంగానే ప్రముఖ రాజకీయ నాయకులను స్వయంగా కలుస్తూ ఇన్విటేషన్‌ అందిస్తూ వారిని ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు విజయ్‌ దేవరకొం, డ రష్మిక దంపతులు వివాహం జరిగిన మరుసటిరోజే భారత ప్రధాని నరేంద్ర మోడీని స్వయంగా కలిసి హైదరాబాదులోని తాజ్‌ కృష్ణ హోటల్లో జరిగే రిసెప్షన్‌ కి స్వయంగా ఆహ్వానించారు. ప్రధాని మోదీని కలిసిన విరోష్‌ జంట.. విజయ్‌ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఆహ్వానించారు. ఇందులో విజయ్‌ దేవరకొండ ఐవరీ ఇండో వెస్టన్‌ ఎంబెల్మెంట్‌ వైట్‌ అండ్‌ వైట్‌ దుస్తుల్లో అందంగా కనిపించగా.. అటు ఎల్లో కలర్‌ పైజామా లో రష్మిక సింపుల్‌ లుక్‌ లో ఆకట్టుకుంది. ఇక మోదీకి ఇన్విటేషన్‌ తో పాటు శాలువాను బహుకరించి తమ రిసెప్షన్‌కు ఆహ్వానించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. కేంద్ర మంత్రిని ఆహ్వానించిన విరోష్‌ జంట.. ఇకపోతే ఈ జంట ప్రత్యేకంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌ షాను స్వయంగా కలిసి ఆహ్వానించారు. అందుకు సంబంధించిన ఫోటోలు కూడా వైరల్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా వెండి గణేషుడి విగ్రహంతో పాటు రిసెప్షన్‌ ఇన్విటేషన్‌ కార్డును అమిత్‌ షా కి అందించి ఆహ్వానించారు ఇక ప్రస్తుతం ఈ ఫోటోలు కూడా సోషల్‌ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. హైదరాబాద్‌ వేదికగా రిసెప్షన్‌.. హైదరాబాదులోని తాజ్‌ కృష్ణ హోటల్లో మార్చి 4వ తేదీన విజయ్‌ దేవరకొండ, రష్మిక మందన్న రిసెప్షన్‌ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ఉదయపూర్‌లో ఉన్న కారణంగా.. రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఇక ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులను రాజకీయ నాయకులను ప్రత్యేకంగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా వివాహం అనంతరం ఈ జంట ప్రత్యేకంగా రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ తమ వేడుకను మరింత కన్నుల విందుగా మార్చుకోబోతున్నారు. విజయ్‌ దేవరకొండ - రష్మిక మందన్న సినిమాలు.. ఇకపోతే విజయ్‌ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య గీతాగోవిందం సినిమాతో మొదటిసారి పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ప్రేమకు దారితీసింది. ఆ తర్వాత డియర్‌ కామ్రేడ్‌ సినిమా చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 2019లో వచ్చిన ఈ సినిమా పర్వాలేదు అనిపించుకుంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత రాహుల్‌ సాంకృత్యాన్‌ దర్శకత్వంలో రణబాలి సినిమా చేస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వస్తున్న మూడవ చిత్రం కావడం విశేషం.. అంతేకాదు వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం కూడా ఇదే కావడం గమనార్హం.

## డెకాయిట్‌ లవ్‌ మెలోడీ రుబరూ



అడివి శేష్‌ కొత్త అవతార్‌లో డెకాయిట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో శేష్‌ తొలిసారిగా మాస్‌, రగ్గడ్‌ పాత్రలో కనిపించనున్నారు. ముఖ్యంగా మదనపల్లె స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమా పై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ ఠాకూర్‌ నటిస్తున్నారు. షానియల్‌ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. తాజాగా విడుదలైన "రుబారూ" పాట ప్రేమ, బాధల కలయికగా అందరినీ హత్తుకుంటోంది. సంగీత దర్శకుడు భీమ్స్‌ అందించిన స్వరాలు రస్టిక్‌ టచ్‌తో మెలోడీని మరింత ఎలివేట్‌ చేసింది. ఆయనతో పాటు చిన్మయి వాయిస్‌ ఈ పాటకు ప్రాణం పోసింది. భాస్కర్‌ భట్ల రవికుమార్‌ రాసిన సాహిత్యం ఒక యువకుడి ప్రేమను, ఆ ప్రేమ తర్వాత జరిగిన ద్రోహంతో అతని జీవితంలో వచ్చిన మార్పును అద్భుతంగా చూపిస్తోంది. శేష్‌ మృణాల్‌ జంట మధ్య ఉన్న సహజమైన కెమిస్ట్రీ ఈ పాటకు ఎమోషనల్‌ పవర్‌. వారి ప్రేమలోని మాధుర్యం, తరువాత జరిగే ద్రోహం వల్ల కలిగే బాధ ఇవన్నీ "రుబారూ"లో స్పష్టంగా కనిపిస్తాయి. ఈ పాట సినిమా కథలో ఒక కీలక మలుపు కాబోతోంది. సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సునీల్‌ నారంగ్‌ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్‌ సమర్పిస్తోంది. 'డెకాయిట్‌' ఏప్రిల్‌ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.


## తెలంగాణ సినీ ప్రస్థానం పుస్తక పరిచయం

డాక్టర్‌ పొన్నం రవిచంద్ర రచించిన తెలంగాణ సినీ ప్రస్థానం పుస్తక పరిచయ సభ హైదరాబాద్‌ ఫిలింనగర్‌ క ల్చరల్‌ సెంటర్‌ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నాగర్‌ కర్నూల్‌ అదనపు కలెక్టర్‌ జి.వి.శ్యామ్‌ ప్రసాద్‌ లాల్‌ ఐఏఎస్‌ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు కె.వి. విజయేంద్రప్రసాద్‌ ముఖ్య అతిథిగా, దర్శక నిర్మాత వేణు ఊడుగుల ఆత్మీయ అతిథిగా, ప్రముఖ సినీ జర్నలిస్ట్‌ ప్రభు, దర్శకులు అల్లాణి శ్రీధర్‌, సినీ పుస్తక రచయిత ఎస్‌ వీ రామారావు, రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.



తెలంగాణ సినీ ప్రస్థానం పుస్తకాన్ని ప్రముఖ రచయిత మామిడి హరికృష్ణకు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ - మాది కరీంనగర్‌ జిల్లా. చిన్నప్పటి నుంచి పుస్తక పఠనం, సినిమాల మీద ఆసక్తి ఉండేది. మా సొంత బుక్‌ స్టాల్‌ కోసం అనేక సినిమా పత్రికలు తీసుకునేవాళ్లం. ఆ పత్రికల్లో సినిమా వార్తలు చదువుతూ, వాటి పేపర్‌ కటింగ్స్‌ భద్రపరిచాను. అప్పుడే పైడి జయరాజ్‌ గురించి తెలుసుకున్నాను. నేను సేకరించిన సినీ సమాచారంతో 80 ఏళ్ల తెలుగు సినీ ప్రస్థానం పుస్తకాన్ని ప్రచురించాను. ఆ పుస్తకానికి ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో నంది పురస్కారం దక్కింది. ఇప్పుడు తెలంగాణ సినీ ప్రస్థానం పుస్త కాన్ని తీసుకురావడం సంతోషంగా ఉంది. నాకు సినిమా జర్నలిజంలో గురువులా భావించే మామిడి హరికృష్ణకు ఈ పుస్తకాన్ని అంకితమిస్తున్నా. తెలంగాణ ప్రాంత సినిమా గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నారు గానీ పైడి జయరాజ్‌ , ఆయనకు ముందు నుంచే చాలామంది తెలంగాణ ప్రాంత నటీనటులు, సాంకేతిక నిపుణులు సినిమా ఇండస్ట్రీలో ఎంతో ప్రతిభ చాటారు. ఇప్పుడు మన టాలీవుడ్‌ లో ఉన్న టాప్‌ డైరెక్టర్స్‌ లో కనీసం పది మంది తెలంగాణ వారు ఉండటం విశేషం అన్నారు.

## 'విక్రమ్‌ ఆన్‌ డ్యూటీ' వెబ్‌ సిరీస్‌ ప్రోమో




బిగ్‌ బాస్‌ 8 విన్నర్‌ నిఖిల్‌ మాలియక్కల్‌ హీరోగా తెరకెక్కిన 'విక్రమ్‌ ఆన్‌ డ్యూటీ' వెబ్‌ సిరీస్‌ జియో హాట్‌ స్టార్‌లో రాబోతోంది. ఈ క్రమంలో టీం రిలీజ్‌ చేసిన ప్రోమో ప్రస్తుతం వైరల్‌ అవుతోంది. అన్ని రకాల అంశాలను జోడించి ఈ సిరీస్‌ను తెరకెక్కించినట్టుగా ప్రోమోను చూస్తే అర్థం అవుతోంది. నిఖిల్‌ మాలియాక్కల్‌ ఈ సిరీస్‌లో ఇన్వెస్టిగేషన్‌ ఆఫీసర్‌గా అదరగొట్టబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఇక డిఫరెంట్‌ స్టైల్‌ ఆఫ్‌ యాక్షన్‌తో నిఖిల్‌ కనిపించబోతోన్నారు. ఓ వైపు సీరియస్‌గా కేసు గురించి చెబుతూ ఉండటం.. మరో వైపు ఆటో వాడితో బేరం ఆడుతూ విక్రమ్‌ పాత్రలో నిఖిల్‌ ఎంట్రీ ఇవ్వడం.. అదిరిపోయింది. రకరకాల నేరాలు, వాటిని ఇన్వెస్టిగేషన్‌ చేయడం లాంటి ఇంట్రెస్టింగ్‌ సీన్లతో ప్రోమోను కట్‌ చేశారు. ఇక ఈ ప్రోమోని చూస్తే సిరీస్‌ను వెంటనే చూసేయాలనే ఉత్సుకతో ఆడియెన్స్‌లో కలిగేలా ఉంది.

## ఓ వైపు పంట పొలాలు, పచ్చటి పైరుతో 'రాకాస' టీజర్‌

ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్‌ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్‌ చేశారు. ఇక ఇప్పుడు జీ స్టూడియోస్‌ సమర్పణలో.. నిహారిక తన పింక్‌ ఎలిఫెంట్‌ పిక్చర్స్‌ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్‌ కుమార్‌ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్‌ శోభన్‌, నయన్‌ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్‌ 3న రిలీజ్‌ చేయబోతోన్నారు. 'రాకాస' గ్లింప్స్‌కి అయితే నెక్స్ట్‌ లెవెల్లో రెస్పాన్స్‌ వచ్చింది. సంగీత్‌ శోభన్‌ కామెడీ టైమింగ్‌, అనుదీప్‌ దేవ్‌ ఆర్‌ఆర్‌, రాజు ఎదురోలు విజువల్స్‌తో చేసిన మ్యాజిక్‌ అందరినీ ఆకట్టుకుంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే కథ ఎలా ఉండబోతోంది? సినిమా బ్యాక్‌ డ్రాప్‌ ఏంటి? అన్నది అర్థమైపోతోంది. పోస్టర్‌లో సంగీత్‌ శోభన్‌ను చూపించిన తీరు, ఓ వైపు పంట పొలాలు, పచ్చటి పైరుతో ప్రశాంతమైన వాతావరణం, మరో వైపు మంటలు, ఏం జరుగుతోందో తెలియని గందరగోళంలో ఉన్న మనుషుల్ని చూపించారు. ఇలా పోస్టర్‌లోనే సినిమాలో ఉండే పలు లేయర్లను టచ్‌ చేశారు.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**